





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 8, జూలై, 2025






# త్యాగానికి ప్రతీక మొహర్రం..

కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ప్రతి సంవత్సరం మొహర్రంను భక్తిశ్రద్ధలతో పాటిస్తారు. రంజాన్ తర్వాత ఇస్లాంలో అత్యంత పవిత్రమైన నెలల్లో ఇది ఒకటి. ఈ నెల ఇస్లామిక్ చంద్రమాన క్యాలెండర్‌కు ప్రారంభాన్ని సూచిస్తుంది. హిజ్రీ క్యాలెండర్‌లో రంజాన్ తర్వాత ఇది రెండవ అత్యంత పవిత్రమైన నెలగా పరిగణిస్తారు. దీని తర్వాత సఫర్, రబీ-అల్-థాని, జుమాదా అల్-అవ్వాల్, జుమాదా అత్-థానియా, రజబ్, షాబాన్, రంజాన్, షవ్వాల్, జు అల్-ఖదా (లేదా ధుల్ ఖదా), జు అల్-హిజ్జా (లేదా జిల్ హిజ్జా/ధుల్ హిజ్జా) అనే చాంద్రమాన నెలలు వస్తాయి. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం సంవత్సర ఆరంభం మొహర్రం నుంచే. ఈనెలలో ముస్లింలు ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు నిర్వహించరు. ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల కోసం సంతాపదినాలు పాటిస్తారు. ఉపవాసం ఉంటారు.

2లో



# 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, సూర్య బ్యూరో జూలై- 07 : జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. తెలంగాణ విద్య కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్‌గా అభివృద్ధి చేయాలని, ఎటువంటి పొరపాట్లు రాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన నిధులను ప్రత్యేకంగా ఎస్.డి.ఎఫ్, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

2లో

- స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలి
- మధిర పట్టణంలో జిం2 విధానంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక
- ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



# సీతారామ ప్రాజెక్టు పనులు జాప్యం

- అధికారులపై ఆగ్రహం
- ఇరిగేషన్ రాష్ట్ర అధికారి పాటిల్‌తో చరవాణిలో మాట్లాడిన మంత్రి
- మారెళ్ళ పాడు లిఫ్ట్ పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలి
- ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో బిజీ కొత్తూరు సమీపంలో ఉన్నటువంటి సీతారామ ప్రాజెక్ట్ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాకిఆయన మాట్లాడుతూ కెనాల్ కు అనుసంధానంగా భద్రాద్రి జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించే లక్ష్యంతో మారెళ్ళ పాడు వద్ద 25 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులన పరిశీలించారు.

2వ పేజీలో...




8లో

## కెయు 23వ స్నాతకోత్సవంలో ఆర్జేసికి రెండు గోల్డ్ మెడల్స్

## కాంగ్రెస్ మహిళా నేత ఇంట్లో చోరీ

కేసు నమోదు చేసిన వియ్యం బంజర పోలీసులు



6లో

# త్యాగానికి ప్రతీక మొహర్రం..








మొదటి పేజీ తరువాయి

ప్రవక్త జీవితం గురించి బోధనల గురించి తెలుసుకుంటారు. మహ్మద్ ప్రవక్త మరణం తర్వాత హజరత్ అబూబకర్ సిద్ధీఖ్, హజరత్ అలీ, హజరత్ ఉమర్ మంచి పాలన అందించారు. కానీ వీరి తర్వాత వచ్చి మావియా చక్రవర్తి ప్రజల్ని హింసించి ఆనందం పొందేవాడు. ఆ తర్వాత యజీద్ తనను తాను ఖలీఫాగా ప్రకటించుకుని క్రూరంగా పాలన సాగించాడు. ఆ సమయంలో హజరత్ హుసేన్ ప్రజల తరపున పోరాటం చేశాడు. శాంతికోసం హజరత్ చేసిన ప్రతిపాదన తిరస్కరించాడు యజీద్. పైగా యుద్ధం ప్రకటించాడు. మొహర్రం నెలలో మొదటి రోజు ఇరాక్ కర్బలా మైదానంలో యుద్ధం ఆరంభమైంది. ఇందులో యజీద్ సైన్యం హుసేన్ తో పాటు కుటుంబసభ్యులను, మహిళలను, పసిపిల్లల్ని సైతం దారుణంగా హతమార్చారు. మొహర్రం నెల ఆరంభమైనప్పటి నుంచి పదో రోజున అల్లాహ్‌ను స్మరించుకుంటూ నమాజ్ చేస్తున్న ఇమాం హుసేన్‌ను శత్రువులు చుట్టుముట్టారు. ఈ దాడిలోమహ్మద్ ప్రవక్త వంశానికి చెందిన దాదాపు డబ్బై మంది వరకు అమరులయ్యారు. ఈ సమయంలోనే హజరత్ హుసేన్ ఆ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వొద్దని ప్రార్థిస్తూ శాపం పెట్టి ప్రాణం విడిచాడు. యుద్ధం పూర్తైన తర్వాత యాజిద్ తెగవారు పశ్చాత్తాపం చెంది తమకు మోక్షం ప్రసాదించమని కోరుతూ గుండెలు బాదుకుంటూ ఏడుస్తూ కణకణమండే నిప్పులపై పాదాలకు చెప్పుల్లేకుండా నడిచారు. ఆ ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో కొనసాగుతోంది. మహ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వారంతా..అమరులైన తమ పెద్దల్ని తలుచుకుంటూ రెండు రోజుల పాటు ఉపవాస దీక్షను పాటిస్తారు. ఈ నెల రోజులు ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు. తెలుగు రాష్ట్రాల్లో మొహర్రం వేడుకలను పది రోజుల పాటూ జరుపుకుంటారు. పదో రోజును ఆషురా దినంగా పాటిస్తారు. అంతకు ముందు రోజు ఉపవాస దీక్ష చేపడతారు. తెలుగు రాష్ట్రాల్లో చాలామంది హిందువులు కూడా ముస్లింలతో కలసి పీర్ల పండుగను జరుపుకుంటారు. పీర్ అంటే మహాత్ముడు, ధర్మ దేశికుడు అని అర్థం. నిజాం పాలించిన ప్రాంతాల్లోనూ మొహర్రం పండుగను ముస్లింలతో పాటూ అంతా కలసి జరుపుకుంటారు.

# సీతారామ ప్రాజెక్టు పనులు జాప్యం

మొదటి పేజీ తరువాయి



అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కెనాల్ పనులు పూర్తయితే పినపాక నియోజకవర్గంలో 25 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది.ఈ నెల చివరి కల్లా పనులు పూర్తీ చేసి జిల్లా కు నీరందించడమే లక్ష్యం తో పనిచేయాలని అధికారులకు మంత్రి గత డిసెంబర్ లోనే ఆదేశాలు ఇచ్చారు. కాని ఇంతవరకు పనులు పూర్తి కాలేదని అధికారులపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేసారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్ట్ వద్ద మారెళ్లపాడు లిఫ్ట్ కెనాల్ ను రూ 25 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పనులు జులై నాటికి పూర్తి కావలసిన లిఫ్ట్ ప్రాజెక్ట్ పనుల జాప్యం పట్ల ఇరిగేషన్ అధికారులపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో మూడు నెలల్లో పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. పనుల గురించి రాష్ట్ర ఇరిగేషన్ అధికారీ పాటిల్‌తో ఫోన్ ద్వారా తెలియజేసారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు మెయిన్ కాలువ పనులు పూర్తయ్యాయని, డిస్ట్రి బ్యూటరీ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.మరో మూడు నెలల్లో పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. పినపాక నియోజకవర్గ పరిధిలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మార్వో ఏ.మణిధర్ డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి,ఎస్ సి,అ శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం డివిజన్ ఎస్సీ రవికుమార్, ఇ. ఇ. తెల్లం శ్రీనివాస్, డి శ్రీనివాస్, ఎంపీడీవో ముత్యాలరావు. తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న విద్యుత్ వినియోగదారులకు లోకల్ కోర్టు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 9న 09 ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకుభద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలోని సబ్ స్టేషన్‌లలో రైతులకు, విద్యుత్ వినియోగదారులకు లోకల్ కోర్టు నిర్వహించబడునని బొమ్మనపల్లి సబ్ స్టేషన్ ఏఈ.బుజ్జి కన్నయ్య సోమవారం తెలిపారు. బొమ్మనపల్లి, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి, వినియోగదారులకు. బొమ్మనపల్లి సెక్షన్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరిచినట్లు తెలంగాణ ఎన్ పిడిసిఎల్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ . ఎన్ .వి .వేణుగోపాల చారి తెలిపారన్నారు.ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపైన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల ,లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపులోడు క్రమబద్దీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు ,కేటగిరి మార్పు, సర్వీసు రద్దు, మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు, రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు.టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్ వి వేణుగోపాల చారి (చైర్పర్సన్) కె రమేష్ ( మెంబర్ టెక్నికల్), ఎన్ వి దేవేందర్ (మెంబర్ అఫ్ ఫైనాన్స్) ,ఎం రామారావు (ఇండిపెండెంట్ నెంబర్ ) కోరారు.

# 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి

ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 12 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు తయారు చేసి తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆమోదం తీసుకుని అవసరమైన పరిపాలన ఉత్తర్వులు జిల్లా స్థాయిలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మధిర పట్టణంలో జిం2 మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని, అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కూడా పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్దం చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డైరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయశాస్త్రంలో 3 బంగారు పతకాలు కైవసం చేసుకున్న గారపాటి సూర్యనారాయణ

## కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో అరుదైన గౌరవం.





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ యువ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్, “ఫీడ్ ద నీడ్” స్వచ్ఛంద సంస్థ చైర్మన్, మాజీ జిల్లా దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ న్యాయశాస్త్రంలో అద్భుత విజయం సాధించారు. ఆయన 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో పాటు మూడు బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు.ఈ పతకాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ స్వయంగా అందజేశారు. ఈ ఘనతపూరిత సన్మానం ఈనెల 7, 2 జరిగిన కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సందర్భంగా జరిగింది.

### ఈ సందర్భంగా గారపాటి సూర్యనారాయణ స్పందిస్తూ

“ఒకేసారి మూడు బంగారు పతకాలు అందుకోవడం తనకు అత్యంత ఆనందాన్ని కలిగిస్తోంది. న్యాయశాస్త్రంపై ఉన్న మక్కువే ఈ విజయానికి కారణం. ఇప్పటికే ఎంసిఏ, ఎం.ఎస్సి .(ఎలక్ట్రానిక్స్), ఎం.టెక్ (కంప్యూటర్స్) పూర్తిచేశాను. తరువాత న్యాయశాస్త్రం పట్ల అభిరుచి కారణంగా ఎల్ఎల్ఎం పూర్తి చేశాను. త్వరలోనే న్యాయశాస్త్రంలో డాక్టరేట్ కూడా పూర్తి చేయనున్నాను,” అని తెలిపారు.సూర్యనారాయణ సాధించిన ఈ ఘనతపై పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీతాతా మధు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహా పలువురు ప్రజాప్రతినిధులు, న్యాయవేత్తలు, విద్యావేత్తలు అభినందనలు తెలిపారు.”ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి న్యాయశాస్త్రంలో యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో పాటు ఒకేసారి మూడు బంగారు పతకాలు సాధించడం గర్వకారణం. యువతకు ఆదర్శంగా నిలుస్తున్న గారపాటి సూర్యనారాయణ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి” అని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం లో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా ఐఐసిటి డైరెక్టర్ శాంతిశ్వరూప్ భట్నాగర్ అవార్డ్ గ్రహీత డి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధి బాధితుడు చంద్రును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

## అండగా ఉంటామని భరోసా కల్పించిన లేళ్ల గోపాలరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని దండుమిట్ట తండా గ్రామానికి చెందిన మాలోత్ చంద్రు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. సమాచారం తెలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు లేళ్ల గోపాలరెడ్డి చంద్రు నివాసానికి వెళ్లి పరామర్శించారు.కిడ్నీ వ్యాధికి చికిత్స పొందుతున్న చంద్రు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉంటూ వ్యాధి నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారి కుటుంబానికి తాము అండగా ఉండి ఆదుకుంటామని గోపాలరెడ్డి భరోసా నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోసు రామారావు, బాదావత్ హరీష్, మాలోత్ నాగేష్ పాల్గొన్నారు.

# 92 కేజీల గంజాయిని స్వాధీనపరుచుకున్న దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** అచ్చుతాపురం దమ్మపేట రహదారి పక్కనున్న పామాయిల్ తోటలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 92 కేజీలు గల 44 గంజాయి ప్యాకెట్లను వదిలేసి వెల్లినట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సోమవారం తెలిపారు. దమ్మపేటలోని అర్బన్ కాలనీ నుండి అచ్యుతాపురం వెళ్లే రహదారిలో అచ్యుతాపురం గ్రామ సమీపంలో ఉన్న ఒక పామాయిల్ తోట కాలువలో పెద్ద మొత్తంలో ప్యాకింగ్ చేసి ఉన్న పొట్లాలను గమనించిన అచ్చుతాపురం గ్రామానికి చెందిన పామాయిల్ తోట రైతు గుజ్జల వెంకటేశ్వరరావు స్థానిక పోలీసులకు సమాచారం అందించాడని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా సుమారు రూ 46 లక్షల 17 వేల 500 విలువ గల గంజాయిని స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సంఘటనపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తో పాటు ఐడి పార్టీ లక్ష్మణ్, రెడ్డి, శ్రీను ఉన్నారు.

## పాఠశాల ప్రదేశంలో మద్యపాన విక్రయాన్ని నిషేధించాలి

### ఏఐఎస్ఎఫ్ నాయకులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల చుట్టుపక్కల ఉన్న కిరాణా షాపులలో మధ్యాన్ని విక్రయం చేస్తున్న కిరాణా షాపులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంకి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చుట్టుపక్కల మద్యన్ని, సిగిరెట్ పాన్ పరకులు అమ్ముతు విద్యార్థులను ధ్యేయంగా చేసుకున్నారని దీని ద్వారా పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఖాళీ సమయంలో అదేవిధంగా పాఠశాల అయిపోయిన తర్వాత దానికి ఆకర్షితులయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. దీని వల్ల చదువులకు దూరం అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం ఒకపక్క డ్రగ్స్ రూపంలో మారకద్రవ్యాల రూపంలో విద్యార్థులను చెడగొట్టొద్దు అని చెప్తూనే సాక్షాత్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కూలు చుట్టుపక్కల మద్యం విచ్చలవిడిగా యదేచుగా విక్రయిస్తున్న గాని ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తక్షణమే విద్యార్థుల సంరక్షణ కొరకు ఈ మద్యం షాపులపై బెల్ట్ షాపులపై మద్యం అమ్ముతూ నీ కిరాణా షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయి, నాయకులు ఇసంపల్లి ప్రసాద్, అజయ్, ప్రశాంత్, కళ్యాణ్,రవి, పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** గత రెండు రోజుల క్రితం స్థానిక డిగ్రీ కళాశాల ఎదురుగా అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం నాడు మృతి చెందినట్లు ఇల్లందు పోలీసులు తెలియజేశారు. అయితే అపస్మారక స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని వైద్య చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం నాడు మృతి చెందినట్లు వారు తెలిపారు. ఫోటోలో ఉన్న ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే ఇల్లందు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మొబైల్ నెంబర్ 8712682070, 8712682072 లకు ఫోన్ చేసి తెలియజేయాలని వారు తెలిపారు.

## రెండో వార్డు ప్రజల చిరకాల వాంఛ స్మశాన వాటిక బ్రిడ్జి

### శరవేరంగా జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు

### పర్యవేక్షించిన మున్సిపల్ మాజీ ఛైర్మన్ దమ్మలపాటి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మున్సిపాలిటీ 2 వ వార్డు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్మశాన వాటిక బ్రిడ్జి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సింగరేణి సంస్థ సహకారంతో ఐరన్ స్తంభాలను సమకూర్చగా మున్సిపాలిటీ కూడా సహకారం అందించింది. గత మున్సిపల్ పాలకవర్గం తరుపున మాజీ మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కూడా అశేష కృషి చేశారు. వార్డు సభ్యురాలు కటకం పద్మావతి కూడా వేగంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.

# జీవో నెం. 282 ను చింపి తగలబెట్టిన కార్మిక జేఏసీ





### 10 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ పట్ల నిరసన

### జెకె సివిల్ గేట్ మీటింగ్లో జేఏసీ నాయకులు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ కార్మిక శాఖ మంత్రి విడుదల చేసిన జీవో నెం.282 ను కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సోమవారం నాడు స్థానిక లేబర్ ఆఫీస్ ఎదుట చింపి తగలబెట్టారు. ఈ సందర్భంగా జెకె సివిల్ గేట్ వద్ద జరిగిన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ జీవోలో పేర్కొన్న 10 విధానం ఏమిటో చెప్పాలని నిలదీశారు. అసలు 10 గంటల జీవో ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటా అని జాయింట్ ఆక్షన్ కమిటీ ప్రశ్నించింది. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి భాస శ్రీనువాస్, సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాహూబ్ షావలి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి రాసుద్దీన్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను అమలుపరుస్తున్నారని, పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి పది గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే విధంగా రాష్ట్రంలో 282 జీవోను ప్రభుత్వం తయారు చేసిందని వారన్నారు. కార్మిక మంత్రి గడ్డం వివేక్ ఈ జీవో సంగతి చెప్పాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులంతా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు కే సారంగపాణి, కార్యదర్శులు పాయం వెంకన్న ,మల్లెల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు నాగరాజు, మహమూద్,ఐఎఫ్ టియు జిల్లా నాయకులు నరసింహారావు, రావురి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్స్‌ను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి రవీంద్రారెడ్డి







### పారిశుద్ధ్యన్ని పాటించకపోతే కఠిన చర్యలు..

### పలు హెూటల్స్ యజమానులకు నోటీసులు...

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** పట్టణంలో ఉన్న హెూటల్స్‌ను ప్రత్యేక, మండల అభివృద్ధి అధికారి బి.రెడ్డి రవీంద్రారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలం తరుణంలో హెూటల్స్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పారిశుద్ధ్యం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన హెూటల్స్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే టిఫిన్ సెంటర్స్‌లో ఎక్కువ శాతం కాలిపోయిన నూనెలను టిఫిన్ లకు ఉపయోగిస్తున్నారని వాటి వలన క్యాన్సర్ లాంటి భయంకరమైన రోగాల బారిన పడి ప్రజల మృత్యువాత పడే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎక్కువసేపు మరిగించిన నూనెలను వాడుతున్నారనే ఫిర్యాదులు అందితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని అన్నారు. ఈ దిశలోనే అపరిశుభ్రతగా ఉన్న హెూటల్స్ యజమానులకు నోటీసులను అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా టిఫిన్స్ హెూటళ్లపై నిఘా కరువు అవటంతో హెూటల్స్ పారిశుధ్యం కరువై తినుబండారాలు తయారీలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ఈ నేపథ్యంలో మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి హెూటల్స్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. అధికారులు హెూటల్స్‌పై నిఘా పెట్టడంతో హెూటల్స్ యాజమానులు పారిశుధ్యంపై పలు జాగ్రత్తలు వహిస్తారని పట్టణవాసులు బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం పట్ల సంబంధితశాఖ అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు. తనిఖీలు నిర్వహించిన వారిలో స్థానిక పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, పంచాయతీ సిబ్బంది కుప్పాల విజయ్, బసవయ్య, నాగు, తదితరులు ఉన్నారు.

# పార్టీలు, కండువాలు వేరైనా బీజేపీ,కాంగ్రెస్‌ల ఆర్థిక విధానం ఒక్కటే




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** కార్మిక వర్గం పై జరుగుతున్న నిరంకుశత్వ దాడిపై ఈనెల 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసి బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు కార్మిక వర్గం బుద్ధి చెప్పాలనీ,కేంద్రంలోని బిజెపి,మోడీ రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాల నిరంకుషత్వ విధానాలకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఇల్లందు మార్కెట్ బిల్డింగు వర్కర్స్ అడ్డా పై జీ ఓ ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం మొదటి నుండే రైతు, కార్మిక,వివిధ తరగతుల ప్రజలపై ఏదో ఒక రూపంలో దాడి చేస్తూనే ఉంది.గతంలో రైతులపై మూడు నల్ల చట్టాలతో దాడి చేస్తే, వాటిని తిప్పి కొట్టడానికి రైతాంగమంతా పెద్ద ఎత్తున పోరాటాని నడిపించి మూడు చట్టాలను తిప్పికొట్టారు. అలాగే ఈరోజు కార్మిక వర్గంపై కూడా లేబర్ కోడ్ ల పేరుతో కార్మికులకు ఉన్న 49 చట్టాల నుంచి 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి ఖజానా నింపుకోవడానికి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా బలి చేస్తున్నారనీ,ఈ లేబర్ కోడ్ లను తిప్పి కొట్టడానికి కార్మిక వర్గానికి అండగా ఈరోజు దేశవ్యాప్తంగా ఉన్న స్వతంత్ర ఫెడరేషన్లు,రైతు సంఘాలు,రైతు కూలీల సంఘాలు, అసోసియేషన్లు, విద్యార్థి సంఘాలు, విద్యుత్తు రంగ కార్మికులు ఇలా అన్ని రంగాల ప్రజలు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ ,నాగరాజు,మహమూద్, పవన్ సత్యనారాయణ కోరి భద్రు,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 5 , 6 దశల థర్మల్ స్టేషన్ల ను సందర్శించిన జెన్కో డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, బి లక్ష్మయ్య



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచలోని కేటీపీఎస్ 5, 6 దశల ధర్మ విద్యుత్ కేంద్రాలను తెలంగాణ జెన్కో డైరెక్టర్ థర్మల్ వై రాజశేఖర్ రెడ్డి బానోతు లక్ష్మయ్య కార్యనిర్వాక ఇంజనీర్ రత్నాకర్ కే టి పి ఎస్ ఐదారు దశల సీఈ ప్రభాకరరావువులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు వివిధ దశలలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న తీరును పరిశీలించారు.

# మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)** - భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈనెల 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## విత్తనాల సేకరణలో మండల స్థాయి ప్రథమ బహుమతి సాధించిన పాల్వంచ ఉన్నత పాఠశాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** - విద్యార్థుల ద్వారా విత్తనాల సేకరణ క్లబ్‌లో భాగంగా సోమవారం పాల్వంచ ఎంఆర్సిలో నిర్వహించిన పోటీలో మండల స్థాయిలో పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో రూ 5000లు గెలుచుకున్నారు. ఈనెల 4వ తేదీన పాల్వంచ మండల పరిధిలోని ఐదు కాంప్లెక్స్ స్థాయిలో విత్తన సేకరణలో పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమంగా నిలిచిన ఐదు పాఠశాలలో ఇందులో పాల్గొనగా పాల్వంచ ఉన్నత పాఠశాలకు బహుమతి వరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాను ప్రకారం విద్యార్థులలో విత్తన సేకరణ దాని ప్రాముఖ్యతను తెలియజేయాలన్న ఉద్దేశంతో.. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో విత్తనాల సేకరించాలని తెలియచేయడం జరిగింది. వారి ఆదేశానుసారం కాంప్లెక్స్ స్థాయిలో విజేతగా పొందినటువంటి విద్యార్థులకు పాల్వంచ మండల స్థాయిలో పోటీ నిర్వహించారు.ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వంచ బోల్లారిగూడెం గూడెం పాఠశాల విద్యార్థులు సుమారుగా 79 పైన విత్తన రకాలను 400 కేజీల పైన విత్తనాలను సేకరించి మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందడం జరిగింది. ఇలా విద్యార్థుల సేకరించటం ద్వారా విత్తనాల రకాలను వాటి ప్రాధాన్యతను తెలుసుకోవడం జరిగింది. జిల్లా స్థాయిలో త్వరలో జరిగే పోటీలకు పాల్వంచ ఉన్నత పాఠశాల పాల్గొనుంది.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీరామ్మూర్తి, నోడల్ అధికారి బి ప్రకాష్ రావు ట్రైనింగ్స్ ఆర్పి రాజశేఖర్, సిఆర్పి లు చందు, కిషన్, గంగరాజు, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభను జయప్రదం చెయ్యండి

**పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ**

**ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం**

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)** - ఈనెల 12న జరగనున్న సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ ప్రాంతంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ఈనెల 12న పట్టణ పరిధిలోని లారీ అసోసియేషన్ హాల్ లో వ ం ఎ ే స ే బ . నిర్వహించనున్నట్లు, పట్టణ పరిధిలోని ప్రతి వార్డు నుండి కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని పట్టణ మహాసభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజ, డీ సుధాకర్, నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, ఉపేంద్ర చారి, మన్నెం వెంకన్న, జకరయ్య, ఎస్ ఏ రెహమాన్, వాడే లక్ష్మీ, గాలి పద్మ, లక్ష్మీ, రాకేష్, వై ఎస్ గిరి, కుర్రు రమేష్, వై వెంకట్రామయ్య, రవి, వెంకన్న, ఆదినారాయణ, కరీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)** - ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎర్రగొర్ల రాదాకృష్ణ..




**దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్)** - అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జారే ఆదినారాయణ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండల కాంగ్రెస్, యాదవ సంఘం నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ (రాదయ్య ) శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి ప్రజా సంక్షేమానికి తపించే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజా సేవలో తరించాలని ప్రజల మన్ననలు పొందుతూ నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు. డైనమిక్ ఎమ్మెల్యేగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఎమ్మెల్యే జారే ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# 15 రోజులాల్లో స్కౌట్ మాస్టర్స్ నియామకం

### ది స్కౌట్స్ డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ గద్దల రమేష్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**- నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఆశయంతో ది స్కోట్స్ అండ్ గౌడ్స్ ఆర్గనైజేషన్ సంస్థ వారు భద్రాద్రి జిల్లా నుంచి ప్రతి మండలం నుండి డిగ్రీ పూర్తి చేసినటువంటి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఈనెల 4న నోటిఫికేషన్ ఇవ్వటం జరిగిందని ది స్కౌట్ డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకై సోమవారం రమేష్ మాట్లాడుతూ ఆదివారం నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించటం జరిగిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రానున్న 15 రోజుల్లో డిగ్రీ పూర్తి చేసి ఉండి అర్హులైన వారికి నేరుగా ది స్కోట్స్, గైడ్స్ ఆర్గనైజేషన్ సంస్థ వారు మీకు ఫోన్ ద్వారా సంప్రదించటం జరుగుతుందని. తర్వాత ట్రైనింగ్ ప్రక్రియ గురించి వివరించటం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ది స్కౌట్స్, గైడ్స్ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిరవహించనున్నట్లు తెలిపారు.

## పెట్రోల్ బంక్ వ్యతిరేక రిలే నిరాహార దీక్షకు మహిళా మండలి మద్దతు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - స్థానిక బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని చేపడుతున్న నేపథ్యంలో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని ఆపివేయాలని గత ఎనిమిది రోజులుగా స్థానికులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు స్థానిక మహిళా మండలి సోమవారం మద్దతు పలికారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు జాన్ బీ మాట్లాడుతూ ప్రయాణికులకు పలు ఇబ్బందులను గురిచేస్తూ బస్టాండ్ లో పెట్రోల్ బంక్ ను నిర్మాణం చేపట్టడం దురదృష్టకరమని అన్నారు. సంబంధిత ఆర్టీసీ అధికారులు గ్రామ సభలో నిర్వహించకుండా, స్థానికుల అనుమతి లేకుండా ప్రైవేట్ వ్యక్తులకు పెట్రోల్ బంక్ నిర్మాణానికి లీజుకు ఇవ్వడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మందలపల్లి నుండి దమ్మపేట బస్టాండ్ వరకు బస్ సర్వీసులు, ఆర్టీసీ సేవలు ప్రయాణికులకు అందించలేని ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఎలా లీజుకు ఇచ్చారని అధ్యక్షురాలు జాన్ బీ అధికారులను ప్రశ్నించారు. పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని విరమించకపోతే మహిళా మండలం నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# జులై 9 న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**– జేఏసీ నాయకుల పిలుపు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ , ఐఎన్టియూసి , సిఐటియు , టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శులు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్ లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఏఐటియుసి , సెంట్రల్ కమిటీ మెంబర్ జి. వీరస్వామి , బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ , సముద్రాల సుధాకర్ , సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ , నరసింహారావు , టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్ , అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్ లను 4 కోడ్స్ కుదించి , విభజించి , కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్ లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరి ంచుకోవాలని , దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు , వారి పిల్లల భవి ష్యత్తు దృష్టిలో పెట్టుకొని , సింగరేణి సం స్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ , ఏఐటీయూసీ , సిఐటియు , టీబీజీకేఎస్ , ఐఎఫ్టియు నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాలుగు" లేబర్ కోడ్స్ రద్దుకై సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**–ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు**

**–సమ్మె విజయవంతం కొరకు గ్రామ గ్రామాన ప్రచారం**



**వైరా మేజర్ సూర్య న్యూస్:**
వైరా మండల పరిధిలో గల అన్ని గ్రామాల్లో గల అంగన్వాడి టీచర్స్, ఆయాలు, ఆశా వర్కర్స్, మిడ్ డే మీల్స్ వర్కర్స్, అదేవిధంగా తాటిపూడి హెూదాలో పనిచేసే అమాలి వర్కర్స్ ను సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యవేదిక నాయకులు కలిసి జులై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు వైరా మండల కన్వీనర్ బాజోజు రమణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్ మాట్లాడుతూ కార్మిక వర్గాలకు చేటు కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మికులను కోరారు. దేశవ్యాప్తంగా జులై 9 జరగబోయే సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రంలో అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్లు సమ్మెకు పిలుపునిచ్చాయని అన్నారు. ఈ సమ్మెకు రాష్ట్రంలోని బిజెపి ఏతర రాజకీయ పక్షాలు అన్ని ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నాయని ప్రజలు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ లో కనీస వేతనం నిర్వహించడానికి శాస్త్రీయత లేదు, ఏడవ పే కమిషన్ సిఫారసు ప్రతిపాదనలు లేవు, కార్మికులకు పూర్తి బాధ్యత లేదు, కార్మికులకు రిజిస్ట్రేషన్ కఠిన తరం చేశారు, ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం మార్చి 12 నుంచి 16 గంటలు పనిచేసే విధానాన్ని తీసుకు రావడానికి ప్రభుత్వం పూనుకుంటుంది. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులకు భంగం కలిగించే ఇలాంటి చట్టాలను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

**–వామపక్ష, సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఐ మండల నాయకులు పొదిలి భాస్కర్ డిమాండ్ చేశారు. స్థానిక చలమల సూర్యనారాయణ భవనం నుండి రింగ్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం నుండి హై స్కూల్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి సెంటర్ వరకు అఖిలపక్షాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమల విఠల్ రావు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ వెంటనే రద్దు చేయాలని అన్నారు. నెలకు కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలని అసంఘటిత కార్మికులు వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తర్వాత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి ఎన్. పి. ఎస్. యు.పి.ఎస్ రద్దు చేయాలని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలి, విద్యుత్ ప్రైవేట్ ఆపాలి, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టకూడదని ఈ సమస్యల పరిష్కారం కోసం జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు బీరెల్లి లాజర్,




సిపిఐ మండల నాయకులు పొదిలి భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతరావు, తడికమళ్ళ చిరంజీవి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చలమాల నరసింహారావు, నల్లమల్ల అరుణ ప్రతాప్, కండే సత్యం, సిఐటియు నాయకులు గుడిమెట్ల బాబు, తాండ్ర రాజేశ్వరరావు, చిట్టి మొదలు కృష్ణ, మేకల బాజీ, రవీంద్ర, చిల్లి ముంత సీతారాములు, పోతిని సత్యనారాయణ, మిద్దె స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓలు ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**–తహశీల్దార్ మద్దెల రమాదేవి**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
బిఎల్ఓ లు ఎన్నికల విధుల్లో అప్ర మత్తంగా ఉండాలని తహశీల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని స్థాని క రైతు వేదికలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బిఎల్ఓ, సూపర్వై జర్లకు ఎన్నికల విధుల అవగాహనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలు బూత్ స్థాయి అధికారుల (బిఎల్ఓ ల) పాత్ర ఎంతో కీలకమని, బిఎల్ఓ లు అందరూ ఫామ్ 6, 6 ఏ, 7 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్ల జాబితాలపై, ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ద్వారా అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తహశీల్దార్ డేవిడ్ కరుణాకర్, గిర్దావర్ లు మటన్ నవీన్ కుమార్, మైథిలి, సీనియర్ అసిస్టెంట్ బొడ్డుపల్లి ఉపేందర్, ఏఎస్ఓ నజీర్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు, తహశీల్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా మెలగాలి

**– ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి పరిష్కారం**

**– పెనుబల్లి మండల తాసిల్దార్ నారాయణమూర్తి**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తమ సమస్యల పై దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు అందజేశారు. వచ్చే దరఖాస్తులను పరిష్కరిస్తామని తహసీల్దార్ సూర్యనారాయణ మూర్తి తెలిపారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లు పూర్తి గా పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించాలని తాహసీల్దార్ యస్ వి నారాయణ మూర్తి మండల స్థాయి అధికారులకు సూచించారు. 25 శాఖ నుండి అధికారులు సిబ్బంది హాజరయ్యారని తహసిల్దార్ తెలిపారు. అధికంగా భూములకు సంబంధించి దరఖాస్తులు దరఖాస్తులను దరఖాస్తుదారులు అందించారని తెలిపారు. ఈ వర్షాకాలం సీజన్ లో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులకు విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్తు సంబంధించిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెరువులు, గండి, కాలువల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. తమ పరిధి లో లేని సమస్య లను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజవాణిలో ఎంపీడీఓ అన్నపూర్ణ, ఏఓ ప్రసాదరాజు, విద్యుత్ ఏఇ భుజంగారావు, వైద్యశాఖ నాగేశ్వరరావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యం

## -ఒకే వేదికపై మూడు పుస్తకాల ఆవిష్కరణ




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**
సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యమని ఆ దిశగా విస్తృత స్థాయిలో సాహిత్యం వెలువడాల్సి ఉందని పలువురు కవులు, వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ కవి ఏనుగు కిషోర్ బాబు రచించిన అద్దుగోడలు కథా సంకలనం, నడుస్తున్న చరిత్ర అనే కవితా సంకలనం, కిషోర శతకం అనే మూడు పుస్తకాల ఆవిష్కరణ సభ సోమవారం స్థానిక జెడ్పి మీటింగ్ హాల్లో జరిగింది. నడుస్తున్న చరిత్రను మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు ఆవిష్కరించగా అద్దుగోడలు పుస్తకాన్ని ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్టు ప్రసేన్ ఆవిష్కరించారు. కిషోర శతకం పుస్తకాన్ని ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు -ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసేన్ అధ్యక్షతన జరిగిన సభలో కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజాన్ని ఆలోచింపజేసేదే సరైన సాహిత్యమని అటు వంటి సాహిత్యం రావాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉంద న్నారు. కిషోర్బాబు తన రచనల ద్వారా సమాజాన్ని ఆలోచింపజేశారని విభిన్న కోణాల్లో తన రచనల ద్వారా భావాలను వ్యక్తం చేశారన్నారు. మారిన ప్రజల ఆలోచనలను పొందుపర్చడంతో పాటు గత కాలపు గ్రామీణ వాతావరణాన్ని సైతం గుర్తుకు తెచ్చారని కొండబాల తెలిపారు. కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కిషోర్ పుస్తకాల్లో కనిపించిందని సామాన్య వ్యవహారాల దగ్గర నుంచి పార్లమెంటు జరుగుతున్న తీరు వరకు నిర్భయంగా వాస్తవాన్ని వెల్లడించారన్నారు. సమాజంలో వచ్చిన మార్పును సువిశిత పరిశీలన చేసిన కిషోర్బాబు వైవాహిక జీవితాలు, అప్పులు, మారిన జీవనశైలి, రాజకీయ -నేతల్లో వచ్చిన మార్పులు తద్వారా నెలకొన్న పరిణామాలు ఇలా ప్రతి విషయాన్ని విశదీకరించి అటు గద్యం, పద్యంలోనూ - వివరించారని తెలిపారు. ప్రసేన్ మాట్లాడుతూ తిరుమలేశుడు మకుటంగా రాసిన కిషోర శతకంలో వాస్తవాలను వెల్లడించారని పేరుకు తిరుమలేశుని పేరుతో భక్తి స్ఫూరించిన వాస్తవికత కవితల్లో చోటు చేసుకుందన్నారు. భౌతిక విషయాలనే కథా వస్తువుగా తీసుకుని మలిచిన తీరు ప్రశంసనీయమన్నారు. సభలో కవి కిషోర్ బాబు మాట్లాడుతూ చిన్నతనం నుంచే రాయడం అలవర్చుకున్నానని సామాజిక విషయాలపైన నా స్పందనను తెలియజేశానని వాటికి అక్షర రూపం ఇచ్చి పుస్తక రూపంలోకి తీసుకు రావడం జరిగిందన్నారు. తొలి పుస్తకాన్ని కిషోర్ మాతృమూర్తి ఝాన్సీకి అందించగా పుస్తక పరిచయాన్ని జనార్ధనసూరి నిర్వర్తించారు. సభలో ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ ప్రస్తుత పరిస్థితులు, వస్తున్న సాహిత్యం అభినందనీయమని పాఠకుల సంఖ్య తగ్గిందని భావించవద్దని మంచి పుస్తకాలకు, సాహిత్యానికి ఎప్పటికీ ఆదరణ కొనసాగుతుందన్నారు. ఈ సభలో కెసిపి సిమెంట్ మేనేజర్ వజ్జా మధుసూదన్, తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్ బాబు, పలువురు కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య గల చేపల కంపెనీని తొలగించాలి



**సూర్య ప్రతినిధి, ఖమ్మం**
నగరంలోని 34వ డివిజన్ పరిధిలో గల రంగనాయకుల గుడి ప్రాంతంలో జనావాసాల మధ్య కొందరు చేపల పంపిణీ వ్యాపారం చేస్తుండడంతో భరించలేని దుర్గంధం వ్యాపించటంతో పలువురికి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, పగలు రాత్రి వ్యాపారం నడుస్తుండడంతో వాహనాల రద్దీ విపరీతంగా ఉండి ట్రాఫిక్ సమస్యలు తలెత్తు తున్నాయని, విపరీతంగా వ్యర్థాలు డ్రైనేజీలో కలవడంతో మురుగునీరు బయటకు పారుతుందని ఆరోపిస్తూ ఆ ప్రాంత వాసులు పలువురు సోమవారం గ్రీవెన్స్ లో మున్సిపల్ కమిషనర్ కు తమ సమస్య పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన చేపల మార్కెట్ ఉన్నప్పటికీని నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల మధ్య చాపల వ్యాపారం చేస్తున్నారని దీనిని అరికట్టాలనివిజ్ఞప్తి చేశారు. కమిషనర్ను కలిసిన వారిలో కల్లేపల్లి లింగయ్య, వి రాము, కె మీరా, వి స్వాతి, సిహెచ్ భాష వి నరేష్ కే రేణుక తదితరులు ఉన్నారు.

# ఘనంగా దాసరి చిట్టి నాయన జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
గంగారం గ్రామం శ్రీమంతుడు, ప్రజల మన్ననలను పొందిన మహోన్నతుడు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నేనున్నాను అనే అండ దండలతో, లక్షల రూపాయలు ఖర్చుపెట్టి గంగారం గ్రామాన్ని అభివృద్ధి చేసిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకి తినిపించి, అందరూ మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గంగారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపి,నిరుపేదలకు, స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ,ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆర్థికంగా చేయూతనిచ్చి సహాయం చేసిన గొప్ప మనిషి మన చిట్టి నాయన అని అన్నారు. గంగారం చుట్టుపక్కల గ్రామాల్లో గల వివిధ ఆలయాలు,చర్చిలు వాటి అన్నిటికి సొంత ఖర్చులతో అభివృద్ధి చేసి,కుర్చీలు, బల్ల లను కొన్ని వందల మంది పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసిన శ్రీమంతుడు అని అన్నారు. ఆయన పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో అదృష్టమని,గ్రామానికి ఒక్కరు ఆయన ఇలాంటి వాళ్ళు ఉండాలని,నిండు నూరేళ్ళ భవిష్యత్తులో చాలామందికి సహాయ కారిగా ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలోకోలగట్ల చ , కావేటి అప్పారావు, బండారు మారేష్, జల్లిపల్లి వాసుదేవరావు, బండారు జగదీష్, ఎస్ కె సుభాని, కోటమర్తి జవహర్లాల్, వలపర్తి మోహనరావు, కొండపల్లి మహేష్, బెజవాడ మనోజ్, తగరం పోలయ్య, సత్యం, బండారు చిన్నమారిష్ , రాచమల్ల నాగేంద్రరావు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టాను తీసుకుంటున్న దళిత స్వప్నం

## -సోంభత్తినికి దక్కిన అరుదైన గౌరవం




**కల్లూరు సూర్య న్యూస్ జూలై 7 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సోంభత్తిని వెంకటేశ్వర్లు (సిల్వరాజ్ ) ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీజీ పూర్తి చేసుకుని కాకతీయ యూనివర్సిటీ నుంచి బిఈడి ఎంపీ చేసుకున్నారని స్టేట్ లెవెల్ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ క్వాలిపై అయ్యారని ఆయన తెలిపారు అంతేకాకుండా 20 జాతీయ 10 అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రత్యేకంగా పాల్గొన్నారు అంతేకాకుండా ఆయన ప్రత్యేకంగా ఒక పుస్తకాన్ని పబ్లిష్ కూడా చేస్తారని తెలంగాణ ఉద్యమంలో అనేక దళిత సమాజంలో ఉద్యమాల్లో ఆయన ఒక ఉద్యమకారుల్లాగా వ్యవహరించాలని ఆయన తెలిపారు23వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణ్ దేవ్ శర్మ చేతుల మీదుగా పిహెచ్డి పట్టాను ఆయన తీసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం దక్కినందుకు ఒక దళిత బిడ్డగా చాలా ఆనందంగా ఉందని వెంకటేశ్వర్లు మీడియాతో తెలిపారు విషయం తెలుసు కున్న అదే గ్రామానికి చెందిన ఆల్ ఇండి యా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ వెంకటేశ్వ ర్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అందులో భాగంగా విషయం తెలుసుకున్న తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన వెంకటేశ్వర్లుకు గ్రామ ప్రజలు పలు రాజకీయ పార్టీల నాయకులు వెంకటేశ్వర్లు కు (సెల్వరాజ్) హర్ష రక్తం చేస్తున్నారు.


# కాంగ్రెస్ మహిళా నేత ఇంట్లో చోరీ

## - కేసు నమోదు చేసిన వియ్యం బంజర పోలీసులు









**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కాంగ్రెస్ నాయకురాలు బుక్కా కృష్ణవేణి ఇల్లు చోరీకి గురైంది. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసుకొని భారీ చోరీ కి పాల్పడ్డారు దుండగులు. 74 గ్రాముల బంగారం అభరణాలు ,1.350 గ్రాములు వెండి ఆభరణాలు అపహరించారు. పెనుబల్లి మండలం వీ.ఎం.బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా కాంగ్రెస్ నాయకురాలు బుక్కా కృష్ణవేణి గత నెల 21 న ఇంటికి తాళం వేసి హైదరాబాదు బంధువులు ఇంటికి వెళ్ళారు. తాళాలు వేసిన ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం గమనించిన స్థానికులు దొంగతనం జరిగినట్లు భావించి ఇంటి యాజమాని కృష్ణవేణి కి ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బాధితురాలు హైదరాబాదు నుండి ఇంటికి చేరుకుని వరకు ఇంటి తాళాలు పగులకొట్టి బీరువా లాకర్ ను ధ్వంసం చేసి అందులోని బట్టలు చిందర వందరగా పడేసి సుమారు 74 గ్రాముల బంగారం,కేజీ 350 గ్రాముల వెండి ఆభరణాలు అపహరణకు గురైనట్లు భాదితురాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.
పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి క్లూస్ టీంను రంగంలోకి దింపి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# కలెక్టర్ కలిసిన పలువురు నూతన అధికారులు





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని, కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించిన తెలంగాణ మైనారిటీ గురుకులాల ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ యం. జె. అరుణ కుమారి.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని, కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించిన జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల అధికారి ఎం.వి. మధుసూదన్.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి....







**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రజావాణి పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలి**

**-మండల స్థాయిలో అధిక సమస్యలు పరిష్కారం కావాలి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025 జనవరి నుండి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న185 ప్రజావాణి దరఖా స్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం కలిగించాలని తెలిపారు. జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని, ప్రజల సమస్యలు చాలా వరకు మండలంలోనే పరిష్కారం కావాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక అడుగు ముందుకు వేసి పని చేయాలని అన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ ను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి చెక్ లిస్ట్ తయారు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్ బ్యాక్ అందించాలని కలెక్టర్ తెలిపారు .ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీ వాసులు సర్వే నెంబర్ 147, 148, 149 లో గత 11 ఏళ్లుగా భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ 2 వేల కుటుంబాలకు వంద గజాలు చొప్పున ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, త్రాగునీరు, కరెంట్ వంటి మౌలిక వసతులు కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రజలు పడుతున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీఓకు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పర్వత నాగమణి తన కుమారుడు శ్రీరామ్ 6వ తరగతి చదువుతున్నాడని, నాయకన్ గూడెం గురుకులంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, బీసీ సంక్షేమ శాఖ ఆర్.సి.ఓ. రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన చల్లా తిరుపతమ్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం నగరానికి చెందిన ఎం. మల్లేశ్వరి తాను పిజి డిప్లమా కంప్యూటర్ చేసి ఉన్నానని, ప్రైవేట్ కంపెనీలో ఐదు సంవత్సరాల పాటు పని చేశానని, ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ అసిస్టెంట్ గా పని చేశానని, పిఎంకేవివై సర్టిఫికెట్ ఉందని, ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మండలం గండగలపాడు గ్రామ ప్రజలు జాతీయ రహదారి వల్ల భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన భూములకు వెళ్లేందుకు మార్గం లేదని, జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు, పంట కాలువలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డీఓ ఖమ్మంకు రాస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పది రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రైల్వే కాలనీ గ్రామస్తులు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనం రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూములలో నిర్మించాలని, జి.పి. భవనం నిర్మాణం కోసం ప్రైవేటు స్థలాలను సేకరించవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తు.... అల్లిపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయింపు

**-దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణిలో అందించిన దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత లబ్ధి దారునికి అల్లిపురంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయించి సమస్యను పరిష్కరించారు. ఖమ్మం మండలం ముస్తఫానగర్ కు చెందిన తుపాకుల శైలజకు 2022 లో వైయస్సార్ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాగా, అప్పుడు అనారోగ్య కారణాల వల్ల ఇల్లు తీసుకోలేక పోయామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసి, ఖమ్మం మండలం అల్లీపురం నందు నిర్మించబడిన ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల) నందు డి3 బ్లాక్ లో జి1 ఇంటిని తుపాకుల శైలజకు కేటాయించారు. కలెక్టరేట్ లో, కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి పట్టా ధృవపత్రంను తుపాకుల శైలజ దంపతులకు సోమవారం అందజేశారు. ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన రోజే ఆ సమస్య పరిష్కారమై డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించినందుకు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, నిబంధనల మేరకు ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.

## పోర్చుగల్ లో ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలి....

**-జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పోర్చుగల్ లో ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా పోర్చుగల్ లో హోటల్ మేనేజ్మెంట్, హౌజ్ కీపర్, సేల్స్ ఎక్జిక్యూటివ్, స్పా థెరపీ, ఈవెంట్ కో ఆర్డినేటర్ వంటి పోస్టులకు, విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని, 21 నుంచి 40 సంవత్సరాలు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, వీరికి 2 నుంచి 5 సంవత్సరాల అనుభవం ఉండాలని అన్నారు. పోర్చుగల్ లో డిప్లొమా/డిగ్రీ హోటల్ మేనేజ్మెంట్ అర్హతతో ఎఫ్ &బీ మేనేజర్, హౌస్ కీపింగ్ సూపర్వైజర్, హౌస్ కీపర్, వేయిటర్ ఖాళీలు, ఐటిఐ / డిప్లమా ఎలక్ట్రికల్ వర్క్ తో మెయింటనెన్స్ టెక్నీషియన్, కులినరి ఆర్ట్స్ లో డిగ్రీతో ఎగ్జిక్యూటివ్ చెఫ్, కుక్, ఇంటర్మీడియట్ సరైన అనుభవంతో కిచెన్ అసిస్టెంట్, మార్కెటింగ్ డిగ్రీతో సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఈవెంట్ మేనేజ్మెంట్ డిగ్రీతో ఈవెంట్ కో ఆర్డినేటర్, మసాజ్ థెరపీ సర్టిఫికెట్ అర్హత తో స్పా థెరపిస్ట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. అభ్యర్థులకు వేతనం 90 వేల నుంచి లక్షా 50 వేల రూపాయల వరకు నెలకు అందుతుందని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు, రెజ్యూమ్ లను tomcom.resume@gmail.comకు మేయిల్ చేయాలని మరిన్ని వివరాలకు 9440052592, 9440049937, 9440051452 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మేమింతే... మాకు ఎవరు అడ్డు చెప్పేది...!

**-వైన్ షాపుల్లో అధిక ధరకు మద్యం విక్రయాలు..**

**-పుట్టగొడుగల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు..**

**-స్లీపింగ్ మోడ్ లో ప్రొబిషనరీ ఎక్సైజ్ శాఖ..**

**-ఖమ్మం జిల్లా వరంగల్ క్రాస్ రోడ్ లో వైన్స్ లో ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా వసూళ్లు..**

**-ఇదేంటండి ప్రశ్నిస్తే తాము రాజకీయ అండ,దండలు ఉన్నాయని అహంకారంతో దురుసుగా వినయోగదారులపై వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఎళ్ళు వెత్తుతున్నాయి ...?**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్**







ఖమ్మం రూరల్ లో మద్యం ప్రియులకు వైన్ షాపుల్లో సరసమైన ధరలకు మద్యం లభిస్తుందని భావించి కాస్త ఒక చుక్క వేసుకొని మానసిక ఉపశమనాన్ని పొందుదామని మద్యం కొనుగోలు కోసం వచ్చిన మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా డబ్బులు వసూలు చేసి వినియోగదారులకు వైన్ షాప్ యజమానులు షాపుదారులు చుక్కలు చూపిస్తున్నారు.. మాకెవరు అడ్డు జెప్పేది అన్నట్లుగా వ్యవహార శైలిలో వైన్ షాపుల యజమానులు...ఇదేంటి అని ప్రశ్నించిన వినియోదారులకు మా వెనుక పెద్ద మనుషులున్నారనీ... తమనెవరు అడ్డుకునేదని.. తాను చెప్పిందే వేదమని దురుసు జవాబులు వినియోగదారులకు దురుసు జవాబులు ఇస్తూ వినియోగదారులు మద్యం సేవించక ముందే మత్తు వదిలేలా వ్యవహరిస్తున్న తీరు ఖమ్మం జిల్లా కేంద్రంలోని రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల పలు వైన్ షాపుల్లో ఈ తతంగం జరుగుతుందని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సూచించిన ఎమ్మార్పీ ధరలకు మధ్యాహ్న విక్రయించకుండా వారు నచ్చిన విధంగా అధిక ధరలు విక్రయిస్తూ వినియోగదారుల పాలిట పలు వైన్ షాపులు శాపంగా మారాయని మద్యం ప్రియులు వాపోతు న్నారు..అధిక వడ్డన సరికాదు..అలసి సొలసిన దేహానికి కాస్త పెగ్గు, 90 సేవిద్దామని వైన్ షాప్ లోకి వెళ్తే 20, 30 కదా లేదా కాస్త ఎక్కువే కదా అని భావిస్తే రోజుకు లక్షలాదిమంది మద్యం సేవించే మద్యం ప్రియులకు అదనపు వడ్డన పేరుతో వసూలు చేస్తున్న అక్రమ దందాకు ప్రొఫెషనల్ ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుందని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.. కొన్ని వైన్ షాపుల, బెల్ట్ షాపుల యజమానులు తాము నజరానాలు ముట్ట జెప్పే వారికి ముట్టజెబుతున్నామని అందరినీ చూసు కుంటు న్నామని, తమను అడ్డుకునే వారెవరు లేరని, తాము చెప్పిందే వేదమని, రాజకీయ అండదండ పలుకుబడి తమకు రాజకీయ అండ దండ పలుకుబడి ఉన్నాయని బాహటంగానే పేర్కొంటూ.. మద్యం ప్రియుల నష నిశాలకు అదనపు రుసుము వడ్డన పేరుతో ఆర్థిక ఇబ్బం దులకు గురి చేస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి..చర్యలు తీసుకోవాలి.. సంబంధిత శాఖ అధికారులు వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఒక వైన్స్ ఇతర వైన్స్ బెల్ట్ షాపులపై కొరడా ఝులిపించి తమ స్లీపింగ్ మోడ్ నుంచి బయటికి రావాలని మద్యం ప్రియులు కోరుకుంటున్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-పండుగలా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు
-కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,దళిత ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మండల ఇన్చార్జ్ చంగల గురునాథం హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కత్తిరించి మందకృష్ణ మాదిగకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గురునాథం మాట్లాడు తూ గడిచిన మూడు దశాబ్దాలుగా మందకృష్ణ అనేక దళిత సామజిక ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ఆయన మిలిటెంట్ పోరాటాలకు ఊపిరిలూదిన ఉద్యమకారుడని పేర్కొన్నారు. ఎస్సీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనంపై ఆయన చేసిన పోరాటం వందేళ్ళైనా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనేక ఏళ్లుగా వెనకబాటుతనానికి గురైన దళిత సామాజిక వర్గాన్ని చైతన్య పరచేందుకు ఎమ్మార్పీఎస్ ను స్థాపించి..తద్వారా ప్రభుత్వాలపై పోరాడి అనేక అవకాశాలను దళితులకు కల్పించారని పేర్కొన్నారు. మంద కృష్ణ చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ తొ సత్కరించిందని గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం దళిత సామాజిక వర్గ ప్రజల తరపున మందకృష్ణకు హృద యపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు.ఈ కార్యక్రమంలొ మండల మాజీ అధ్యక్షు లు దెబ్బేందల సాయికుమార్ మాదిగ, చాపలమడుగు నరసింహారావు మాదిగ, దామెర్ల శ్రీకాంత్ మాదిగ,ప్రముఖ అంబేద్కర్ వాదులు ఇడుపుల రాజు,కంచపోగు నరసింహారావు,తంబర్ల నరసింహారావు, నీలాల ప్రదీప్,నల్లగట్ల రాము, గార్లపాటి కృష్ణ, ఇసంపల్లి కళ్యాణ్, మోదుగు రవి, దెబ్బిందల శ్రీను, ఆకాష్, సందీప్, కాకటి వెంకట్, నరేందర్, శివ పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ అంతరాయంపై నిరసన గళం

-విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన బేతాళపాడు గ్రామస్తులు
-ధర్నాకు సంఘీభావం తెలిపిన సిపిఎం పార్టీ నాయకులు, -సమస్య పరిష్కరిస్తామన్న ఏఈ ప్రకటనతొ ధర్నా విరమణ





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలోని బేతాళపాడు గ్రామంలో అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా గ్రామస్తులు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.విద్యుత్ కార్యాలయ గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా తయారైందని,అప్రకటిత విద్యుత్ కోతలు విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు.రాత్రి వేళల్లో అధికారులు విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు.ప్రతిరోజు వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకునే సమయంలో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారని, వర్షాకాలం కావడం వల్ల గ్రామాల్లో భయంకరమైన దోమలు కుట్టడం వల్ల తాము నిద్రపోయే పరిస్థితులు లేవన్నారు. చిన్న వర్షపు జల్లు పడినా విద్యుత్ అధికారులు సరఫరాను నిలిపివేస్తున్నారని, విద్యుత్ అంతరాయం వల్ల తాము తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు చేపట్టిన ధర్నాకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి యాస నరేష్ సంఘీభావం తెలిపారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యపై మండల విద్యుత్ శాఖ ఇన్చార్జ్ ఏఈ నరసింహారావు ను ఫోన్లో సంప్రదించగా..గ్రామ ప్రజలకు విద్యుత్ అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడతామని, గ్రామంలో మండల విద్యుత్ శాఖ అధికారులతో మరమ్మత్తులు నిర్వహించి నిరంతరాయంగా సరఫరా జరిగేలా చర్యలు చేపడతామని తెలిపారు.దీంతో గ్రామస్తులు నిర్వహించిన ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి బోయిన గోవిందు, మొగిలి శెట్టి నాగయ్య, చింతల నరసింహారావు, బొడ్డు సర్వేశ్,పుప్పాల సత్యనారాయణ,రెడ్డి బోయిన లక్ష్మినారాయణ,శ్రీను,చలమల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కెయు 23వ స్నాతకోత్సవంలో ఆర్జేసికి రెండు గోల్డ్ మెడల్స్





**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....**
కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం లో ఆర్జేసి విద్యార్థి నీ సాయి వీర సుప్రియ బీఎస్సీ మ్యాదమెటిక్స్ , కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ లలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈమేరకు సదరు విద్యార్థి ని ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో కూడా 20 గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు.కళాశాల స్థాపించిన 26 సంవత్సరాల్లో 20 గోల్డ్ మెడల్స్ సాధించడం గర్వకారణమన్నారు. దీనితో పాటు తమ కళాశాల మిగతా కళాశాలలు సాధించలేని బహుళజాతి కంపెనీల లో క్యాంపస్ ప్లేస్ మెంట్ లు సాధించినట్లు తెలిపారు.తమ కళాశాల లో విద్య తోపాటు విద్యార్థి ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.తమ విద్యార్థులు బీకాం తో పాటు బీఎస్సీ నుండి కూడా యూనివర్శిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.

## ఉత్సాహంగా వన మహొత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-**
అశ్వారావుపేట మండల కేంద్రంలోని రింగ్ రోడ్డు పక్కన ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి వనమోహత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. సోమవారం ఉపాధిహామీ ఏపీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అటవీశాఖ, రెవెన్యూ, పోలీస్, స్థానిక అధికారులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గలో లక్ష మొక్కలు నాటడంమే తన లక్ష్యం అని తెలిపారు. ఏపీవో రామచంద్రరావు మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామ పంచాయతీలలో 30 నర్సరీలు ఉన్నాయని తెలిపారు. మండలంలోని అన్ని నర్సరీలలో వనమోహత్సవ కార్యక్రమానికి మొక్కలు పెంపకం చేసి రెడీ చేసి పెట్టామని తెలిపారు.జూలై మాసం అంత వరమోహత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ములగ మొక్కలు నాటారని అన్నారు. వన మహొత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రెవెన్యూ, అటవీ శాఖ,ఎంపీడీవో , పోలీస్ శాఖ అధికారులతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేటలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) -**
మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని రింగ్ రోడ్డు సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ నాయుకులు మాట్లాడుతూ మాదిగ జాతి అభివృద్ధికి, మాదిగల హక్కుల కోసం ఏబీసీడీ వర్గీకరణకు అలేపెరగని పోరాటం చేసిన మాదిగ జాతి ముద్ద బిడ్డ మందకృష్ణ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మందకృష్ణ మాదిగ ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయుకులు, మండల వ్యాప్తంగా గ్రామ కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్‌ను వెంటనే ప్రకటించాలి : ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మున్నూరు కాపు కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలి అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు.ఖమ్మం నగర పరిధి లోని 32వ డివిజన్ నూతన కమిటీ నీ సోమవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు లు వ్యవసాయమే ప్రధాన వృత్తి గా జీవనం సాగిస్తున్నారని తెలిపారు.కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బడ్జెట్ ను కేటాయించడం వల్ల వారికి మేలు జరుగుతుందన్నారు. ఇప్పటి కే పాలకులు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని,దీనిని వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సంఘం నూతన కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.నూతన గౌరవ అధ్యక్షులుగా మూలగుండ్ల శ్రీహరి, అధ్యక్షులుగా కుమ్మరికుంట్ల సత్యనారాయణ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు , మాటేటి కిరణ్ పాల్గొన్నారు..

# ముమ్మాటికి శ్రమ దోపిడే....

-కార్మికుల కడుపుకొట్టి, కార్పొరేట్లను మేపే కుట్ర
-10 గంటల పనిదినాల జీ.ఓ 282ను ఉపసంహరించుకోవాలి
-9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి
-మోదీ విధానాలను అవలంబిస్తున్న రేవంత్ సర్కార్
-సీపీఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి



కల్లూరు జులై07(సూర్య న్యూస్):
కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 10 గంటల పని దినాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తూ జీ.ఓ విడుదల చేయడం కార్మిక చట్టాలను కాలరాయడమేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసి, వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని ం) డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి అన్నారు.జులై 9న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ మండల కమిటీ సభ్యురాలు తన్నీరు కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 9న దేశ వ్యాప్త సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మిక, కర్షక లోకం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను కాకుండా గుజరాత్, కర్నాటక రాష్ట్రాల్లో అమలు పరుస్తున్న 10 గంటల పని దినాలను తెలంగాణలో నూ అమలు పరుస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చీకటి ఒప్పందాలకు నిదర్శనమని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు ఏడాదికి కనీసం 200 పనిదినాలు కల్పించాలన్నారు. రోజు కు రూ.600 కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కల్లూరు మున్సిపాలిటీ అయిన సందర్భంగా మున్సిపాలిటీలోపనిచేస్తున్న కార్మికుల ను ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని ,పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ సమ్మెలో అంగన్వాడీలు ,ఆశా వర్కర్లు, గ్రామ దీపికలు భవన నిర్మాణం కార్మికులు, హమాలీలు, ఆటో కార్మికులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పని చేస్తున్న అందరూ కూడా పాల్గొనాలని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, శీలం పకీరమ్మ, పార్టీ సియర్ నాయకులు చింతలపూడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారులకే రాజీవ స్వగృహ ప్లాట్లు కేటాయింపు

-ఈ నెల 10 తేదీ లోపు రెండు లక్షల రూపాయలు ఎస్.బి. ఐ బ్యాంక్ లో డిపాజిట్ చేయాలి
-తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హౌస్ బిల్డింగ్ సొసైటీ తీర్మానం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశము టీ జీవో భవనం నందు అధ్యక్షులు కట్టా కిషోర్ మరియు కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటివరకు హౌస్ బిల్డింగ్ సొసైటీ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులు 1012 మంది సభ్యులుగా చేరడం జరిగిందనీ హౌస్ బిల్డింగ్స్ సొసైటీ కి బ్యాంకులో రెండు లక్షల డిపాజిట్స్ 20 మంది తీసుకోవడం జరిగిందనీ,రాజీవ్ స్వగృహ ప్లాట్స్ కావలసినవారు ఈనెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోనే ఉన్న వీడియోస్ కాలనీలో ఉన్న ఎస్బిఐ నందు రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేయుటకు చివరి తేదీగా ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా పలు అంశాలపై తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులురాష్ట్ర ఉద్యోగుల ఐకాసా సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని సొసైటీ సభ్యులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముందుగా నిర్ణయించిన మేరకు గెజిటెడ్ అధికారులకు మాత్రమే ఈ రాజీవ్ స్వగృహ ప్లాట్స్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందనీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా మాకు కూడా అవకాశం కల్పించాలని అభ్యర్థన చేయడం జరిగిందనీ, గెజిటెడ్ అధికారులు త్వరగా రెండు లక్షల రూపాయలు ఈనెల 10వ తారీఖు లోపు డిపాజిట్ చేసినట్లయితే వారికే ఇవ్వడం జరుగుతుందన్నారు. అలా కాని పక్షంలో మిగతా యూనియన్ సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు అవకాశం కల్పించే విధంగా సొసైటీ నిర్ణయం తీసుకుంటుందనీ, సభ్యులు దీనిని గమనించాలని పేర్కొన్నారు.ఈ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో 2011 ఏర్పాటు చేయడం జరిగిందనీ,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న గెజిటెడ్ ఉద్యోగులు దీనిలో భాగస్వాములు అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.ఈ రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ లో ఫ్లాట్స్ మొత్తం 576 ఫ్లాట్స్ ఉన్నాయనీ,దీనిలో 1150 స్క్వేర్ ఫీట్ తో 2 1/2బి.హెచ్. కే 288 ఫ్లాట్స్ ఉన్నాయన్నారు.అదేవిధంగా 1450 స్క్వేర్ ఫీట్ తో 3 బి.హెచ్.కే ఫ్లాట్స్ 288 ఉన్నాయన్నారు.గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఖమ్మం జిల్లాలోని ప్రప్రథమంగా ఉమ్మడి జిల్లా ఉద్యోగులకు అవకాశం కల్పించాలని అన్ని వసతులతో ఉండే విధంగా హైదరాబాదు స్థాయి కంటే మెరుగ్గా ఉద్యోగులకు ఫ్లాట్స్ ను నిర్మించాలని సభ్యులకు తెలియజేయడం జరిగింది.స్క్వేర్ ఫీట్ 2700 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందనీ, సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన కోరారు..ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఉద్యోగుల ఐకాస కన్వీనర్ కస్తాల సత్యనారాయణ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు మరియు, టి.జీ. ఓ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్ డైరెక్టర్స్ యు మహేష్ బాబు శ్రీమతి సుధారాణి డాక్టర్ సంజయ్ అదే విధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలి ...

-జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్
-వాణిజ్య అవసరాలకు నాన్ డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించాలి

ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రభుత్వ ఆదేశాలనుసారం ఆహారభద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 4,15,905 ఆహార భద్రత కార్డులకు 12,03,943 మొత్తం యూనిట్లకు గాను 9,64,236 యూనిట్లు మాత్రమే ఈకెవైసి చేయించు కున్నారని, మిగిలిన సభ్యులు అందరూ వెంటనే ఈకెవైసి చేయించాలని తెలిపారు.ఎన్ఫోర్స్మెంట్ స్టాఫ్ తనిఖీలలో ఖమ్మం నగరంలో వాణిజ్య సముదాయాలలో అనగా హోటల్స్, హాస్టల్స్, రెస్టారెంట్లలో గృహ ఉపయోగానికి వాడాల్సిన గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు తెలిసి, వారిపై 6 ఏ కేసు నమోదు చేస్తూ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొ న్నట్లు తెలిపారు.
వాణిజ్య అవసరాలకు నాన్ డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించాలని, లేని యెడల అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కామేపల్లి మండలంలో ఘనంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

– పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, -పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సాధించిపెట్టిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ లోని 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం పం చాలని డిమాండ్తో గౌరవ మంద కృష్ణ మాదిగ గారు 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన దండోరా ఉద్యమం జిల్లాలు, మండలాలు, రాష్ట్రాలు దాటి భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీలను ఏ బి సి డి లు గా వర్గీకరించుకోవచ్చని సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర షూట్ గారి తీర్పు ప్రకారం రాష్ట్రంలోని రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏబిసిడి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. ఈ వర్గీకరణ పోరాటం గతం 31 సంవత్సరం గా జాతి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం పోరాడుతూ సమాజంలోని అన్ని వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కుతుంది ఉదాహరణకు వికలాంగుల పెన్షన్లు ,వృద్ధుల వితంతుల పెన్షన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు రేషన్ కోట పెంపుదల, ఇతర అనేక డిమాండ్లు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి సాధించిన విజయం. ఈ కార్యక్రమంలో ఈరోజు మండలంలో జరిగిన 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన పెద్దలకు శాలువాలు ద్వారా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,లి పగిడి పల్లి కాటయ్య కొండ రాంబాబు పి వెంకటేశు గుండ్ల చిరంజీవి మోదుగ ఆనందరావు గుండ్ల వెంకన్న దాసరి సురేష్ దాసరి వెంకన్న మంద రవి పాటిబండ్ల రమేష్ సంద్రు వెంకన్న చిప్పలపల్లి రఘుపతి గుండ్ల ఆనందరావు అశోకు రమేష్ రాంబాబు సుందర్ రావు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదలకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10 వ తేదీన కలెక్టరేట్ ముట్టడి

-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో జిల్లా అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్స్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ 8158 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, ఇవి విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు, యాజమా న్యాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.గత ప్రభుత్వం ఏ విధ ంగా అయితే ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసి స్కాలర్షిప్స్ రియంబ ర్స్మెంట్స్ ఇవ్వకుండా పేద మధ్యతరగతి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందో మాది ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వ విద్యార ంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా రియంబర్స్మెంట్స్ పై ఎప్పుడు వరకు స్పందించినటువంటి పరిస్థితి ఉందనీ,విద్యాశాఖ మంత్రిని నియమించకుండా నిర్లక్ష్య వహిస్తున్నారనీ, తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించి స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులతో పదో తారీఖున ఖమ్మం జిల్లా కలెక్టరేట్ను ముట్టడిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు హరీష్, భాను, నాయకులు త్రినాథ్, సుశాంత్, వంశీ, మణికంఠపాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి......

**-ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండపర్తి.....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**




కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. సోమవారం చింతకాని మండల ఏఐకేఎస్ మండలకమిటీ సమావేశం దొబ్బల వెంగళరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొండవర్తి గోవిందరావు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం కార్పొరేట్ అనుకూల కార్మి, కర్షక వ్యతిరేక ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఎన్నికలకు ముందు మూడు వ్యవసా నల్లచట్టాలపై తప్పుతెలుసుకున్నామని వాటిని రద్దుచేస్తామన్న మోడీ ఇంత వరకు వాటిని రదు చేయలేదన్నారు. వందేళ్లు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి తీసుకురావడంలో మోడీ అంతర్యం ఏమిటో ఖర్చుల ప్రాతిపాదిక రైతులు పండించే వంటలన్నింటికీ కనీస మద్దతు ధర నిర్ణయించాలని స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో గతంలో కార్మికులు పోరాడి సాధించుకన్న 44 చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా నాయకులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, వ్యకాస జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి,, మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు గోగుల ఆది, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి, వ్యాకన జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కొండవర్తి బాలాజీ, సారిక వెంకటనర్సయ్య, బొడ్డు కొండలరావు, సింగారపు రామలింగం, అనిల్, శ్రీను, పుల్లయ్య, రాంబాబు, కన్నెబోయిన నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది...**

**-ముఖ్యఅతిథిగా తిరుమలయపాలెం మండల ఇన్చార్జ్ చింతిరాల నాగభూషణం మాదిగ**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**




తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలోని అన్ని కులాలు అన్ని మతాల సహకారంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ జెండా జెండా ఆవిష్కరించడు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసింది అని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య శ్రీ, ఆసరా పెంక్షనులు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల ఉద్యోగాలు , మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించింది అని అన్నారు. ఈ ఫలితాలు అన్ని వర్గాలు పొందుతున్నారు అని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుంది అని అన్నారు. మూడు దశాబ్దాలుగా ఏ బి సి డి వర్గీకరణ కోసం పోరాటం చేసి ఏబీసీడీ వర్గీకరణ సాధించాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ కళాబృందం ఆటపాట కళాకారులు పెద్దపాక విజయ్ గంట వీరభద్రం తిరపయ్య, సుధాకర్ ఆటపాట నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లమల్ల ప్రతాప్, బత్తుల రాధాకృష్ణ, బెల్లం రమేష్,గద్దల సుధాకర్, పోలేపొంగు నరసింహారావు, కుమ్మరి కుంట్ల నాగరాజు, టేకుమట్ల బాబు,పోలేపొంగు ఉపేందర్, ఎమ్మార్పీఎస్ ఎర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరమళ్ళ వెంకటేశ్వర్లు, గోవింద సుధాకర్, గోవింద అన్వేష్,చిర్రా నవీన్, గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, పోలేపొంగు వెంకన్న, గద్దల సురేష్, గంట వీరభద్రం, గంట వీరయ్య, వేమూరి అచ్చయ్య, ఇసు మధు, గోవింద బన్ను,గోవింద సాగర్, వినోద్ వేమూరి సందీప్, గుగ్గిళ్ళ నాగేష్, వంగూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




జులై 9న దేశవ్యాప్త0గా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గవర్నమెంట్ హాస్పటల్ సమ్మె పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) నగర నాయకులు అంబేద్కర్ జగదీష్ మాట్లాడుతూ రెండు లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులను చేస్తామని హామీ ఇచ్చారు తప్ప హామీ అమలు కావటం లేదని కాంట్రాక్ట్ కార్మికులందరికీ రెగ్యులర్గా జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు మోడీ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత కల్పించాలని చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారుకేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోసం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత ఆ సంఘటిత రంగంలో ఉన్నా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వంలు లేబర్ కోడ్ ని ఆమాలు చేస్తామని బాటంగా ప్రకటించి అమలు పూలుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చింది. రాత్రి షిఫ్టులో మహిళలు పనిచేయాలని నిర్ణయించింది, దేశంలో అనేక రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కూడా సాగుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినంతన చేశారు.

ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికుల ఐక్యంగా ఉద్యమం చేయాలని వారు పిలుపును వ్వడం జరిగింది పాల్గొన్నారు. ఈ పోస్టర్ కరపత్రవిష్కరణలు టియుసిఐ నాయకులు సైదులు షబ్బీర్ రాధమ్మ భాను లలిత తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్సిల్ లు పంపిణీ చేయడం అభినందనీయం

**-ప్రదానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాస్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు వాసిరెడ్డి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నోటి పుస్తకాలు, పెన్సిల్స్, ఎరేజర్స్ మొదలైన వస్తువులను అందించడం ఎంతో అభినందనీయమని వేణుగోపాల్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో గత మూడు సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ పాఠశాల లో ని అనేకమంది పేద విద్యార్థులకు ఎంతో మేలు చేస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు వాసిరెడ్డి సుబ్బారావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిల్స్ అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సేవాసమితి సభ్యులు వాసిరెడ్డి చక్రధర్ రావు ,అర్జున్ రావు, వీరభద్రం, రాధాకృష్ణ, రామ సీత పాఠశాల ఉపాధ్యాయురాలు జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



ఖమ్మంలోని సూర్యతేజ ఫ్రైమ్ హొటల్ లో ఘనంగా జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ( కే బి ఏ ) 2025 -2028 కాలానికి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్ నూతన కమిటీని అధికారికంగా ప్రకటించగా, సమావేశంలో ఉన్న సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం:అధ్యక్షులు: తుంపాల కృష్ణమోహన్ప్రాదాన కార్యదర్శి: వాసిరెడ్డి నాగేశ్వరరావుకోశాధికారి: బానోతు ప్రసాద్ ఉపాధ్యక్షులు:తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తంగిళ్లపల్లి శ్రీనివాస్,ముహమ్మద్ అబ్దుల్ రజాక్,కాకుమాను నరసింహారెడ్డిసహాయ కార్యదర్శులు:పోల్నెడి శ్రీనివాస్, క్రాంతి,సోమ సత్యనారాయణ,వాసుదేవ చారి,అదనంగా, ఎన్నికైన సభ్యులు:గౌరవ సలహాదారులు,కోఆర్డినేటర్లు,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ( ఈసీ మెంబెర్స్). ఈ కార్యక్రమంలో కొత్త కమిటీని సభ్యులు అభినందించగా, ఖమ్మం బిల్డింగ్ రంగ అభివృద్ధిలో మరింత చురుకుగా పనిచేస్తామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఈ నెలాఖరులో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ముగిసిన మొహర్రం వేడుకలు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మండలంలోని పలుగ్రామలలో గత 10 రోజులుగా నిర్వహించిన మొహర్రం వేడుకలు సోమవారం రాత్రితో ముగిశాయి. మొహర్రం పండుగ సందర్భంగా అమ్మపాలేం, తనికెళ్ళ,గుబ్బాగుర్తి,లాలపురం,సిద్దిక్ నగర్ గ్రామాలలో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ (పీర్ల పండుగ)హజ్రత్ లాల్ సాబ్ మౌలాలి దర్బార్ మొహర్రం ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ఎంతో పవిత్రంగా చేసే వేడుకలో కులమతాలకతీతంగా బేదప్రాయం లేకుండా ఒకరితో మరొకరు మమేకమై ఐక్యత సాటి విధంగా ఈ మొహరం పండుగ ఉత్సవాలను అమ్మపాలెం గ్రామంలో 300 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. మహమ్మదీయ ప్రవక్త మనవడు హజరత్ లాల్ సాహెబ్ నీతి న్యాయం కోసం పోరాడి అమరుడైనాడు. ఆయన స్మరిస్తూ నిర్వహించుకునే మొహరం వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై తిలకించారు. అసై దుల అంటూ దైవజ్ఞులను స్మరిస్తూ పూజలు చేసారు. భక్తులకు ఎటువంటి అసౌక్యారాయం లేకుండా ముజవర్లు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ముజావర్లు గాలిబ్ ఫాష,హుస్సేన్ సాబ్,రంజాన్ సాబ్,సైదులు,బాబుసాహెబ్, సొంద్ సాహెబ్, మధార్, జాని,గాలిబ్ ఫాషా,సలీం,లాల్ సైదులు, నభి పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టాను తీసుకుంటున్న దళిత స్వప్నం

### –సోంభత్తినికీ దక్కిన అరుదైన గౌరవం



కల్లూరు సూర్య న్యూస్

జూలై 7 :

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సోంభత్తిని వెంకటేశ్వర్లు (సిల్వరాజ్ ) ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీజీ పూర్తి చేసుకుని కాకతీయ యూనివర్సిటీ నుంచి బిఈడి ఎంపీ చేసుకున్నారని స్టేట్ లెవెల్ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ క్వాలిపై అయ్యారని ఆయన తెలిపారు అంతేకాకుండా 20 జాతీయ 10 అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రత్యేకంగా పాల్గొన్నారు అంతేకాకుండా ఆయన ప్రత్యేకంగా ఒక పుస్తకాన్ని పబ్లిష్ కూడా చేస్తారని తెలంగాణ ఉద్యమంలో అనేక దళిత సమాజంలో ఉద్యమాల్లో ఆయన ఒక ఉద్యమకారుల్లాగా వ్యవహరించాలని ఆయన తెలిపారు23వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్డి పట్టాను ఆయన తీసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం దక్కినందుకు ఒక దళిత బిడ్డగా చాలా ఆనందంగా ఉందని వెంకటేశ్వర్లు మీడియాతో తెలిపారు విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ వెంకటేశ్వర్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అందులో భాగంగా విషయం తెలుసుకున్న తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన వెంకటేశ్వర్లుకు గ్రామ ప్రజలు పలు రాజకీయ పార్టీల నాయకులు వెంకటేశ్వర్లు కు (సెల్వరాజ్) హర్ష రక్తం చేస్తున్నారు

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వల్లభనేని రామారావు



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 50వ సంవత్సరం గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులుగా వల్లభనేని రామా రావు ప్రమాణ స్వీకారం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఎలక్ట్ ఉదయ్ పిలని పాల్గొని రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడితో మరియు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు . అసిస్టెంట్ గవర్నర్ పి.శ్రీ మహా లక్ష్మి 11 మంది నూతన కార్యవర్గ సభ్యులను రోటరీ క్లబ్ లోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఖమ్మం రోటరీ క్లబ్ అగ్రస్థానంలో ఉన్నదని , రోటరీ లింబ్ సెంటర్ ద్వారా కృత్రిమ పాదాలు అందించడమే కాకుండా రోటరీ డయాగ్నస్టిక్స్ సెంటర్ ద్వారా సరసమైన రేట్లతో ప్రజలకు సేవ అందించడం గౌరవ దగ్గ విషయమని ప్రసంశించారు . రోటరీ క్లబ్ 50వ సంవత్సరంలోకి అడుగుబెడుతున్న సందర్భంగా ( గోల్డెన్ జూబ్లీ సంవత్సరం ) లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక గొప్ప ప్రాజెక్టును పంపించవలసిందిగా కొత్త సభ్యులకు తెలిపి జిల్లాలోను , ప్రపంచంలోను రోటరీ యొక్క సేవలు గురించి వివరించమన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ , ట్రస్టు కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , ఐ రామకృష్ణ , బి సుధాకర్ రావు , పి నాగేశ్వరరావు , మహమ్మద్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు .

# మాదిగల ఆత్మగౌరవం నిలబెట్టింది మందకృష్ణ మాదిగ

### – మాదిగ అని ధైర్యంగా చెప్పుకుంటున్నామంటే దానికి కారణం మందా కృష్ణ మాదిగే

### –ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, జెండా ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు






కల్లూరు జులై 7 (సూర్య న్యూస్):

మాదిగల ఆత్మగౌరవం కాపాడింది మంద కృష్ణ మాదిగ అని, నేను మాదిగని ధైర్యంగా చెప్పుకునే స్థాయికి మాదిగ జాతిని తీసుకొచ్చింది మందకృష్ణ మాదిగ అని ,ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ,ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ ఉప కులాలు నష్టపోతున్నాయని, కేవలం ఒకే సామాజిక వర్గం 59 ఉపకులాల రిజర్వేషన్లను అనుభవిస్తున్న నేపథ్యంలో వర్గీకరణ అమలు చేసి అన్ని కులాలకు సమాన హక్కులు కల్పించాలని జూలై 7 1994 ఈధిమూడి గ్రామంలో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్సీను స్థాపించి నేటికీ 31 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు మాదిగల దైవం మందకృష్ణ మాదిగ జన్మదినం వేడుకలు, కల్లూరు మున్సిపాలిటీ పరిధి శాంతినగర్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ,ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు .మీ సందర్భంగా సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో కులం పేరు చెప్పుకునేందుకు సిగ్గుపడే మా మాదిగ జాతి, నేడు పేరు పక్కన కులం పేరు పెట్టుకో నే స్థాయికి సగర్వంగా పెరిగిందని మాదిగల హక్కుల సాధన కోసం ఆవిరిభవించిన ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాలు పూర్తి చేసుకుందని మాదికలను ఏకతాటిపై నడిపిన తమ నేత మందర కృష్ణ మాది గకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కల్లూరు పట్టణ అధ్యక్షుడు ఆదూరి కిరణ్, మండల అధ్యక్షుడు సంగేపు రామకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్స్ యంగల పెంటయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు, రిటైర్డ్ సెక్రటరీ ఖమ్మంపాటి నాగేశ్వరరావు, ఖమ్మంపాటి రమేష్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, బొక్క వెంకటేశ్వర్లు, యంగల సురేష్, యంగల వెంకటేశ్వర్లు, కొరకప్పు ప్రసాద్, ఖమ్మంపాటి బాబురావు, తేళ్లూరి భాస్కరరావు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు (అబ్బాయి) , మల్లాది బసవయ్య, మల్లాది ప్రసాద్, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు,దాసరి డేవిడ్ రాజ్, పరిగడుపు రాము, కనకపుడి జయరాజు, కొత్తపల్లి వీరేంద్ర, మాతిపోగు ముఖేష్, మోదుగు రమేష్, మాతిపోగు రాము, కిన్నెర రాజు, కిన్నెర యాకోబు, వేల్పుల వరదయ్య ,కంటిపూడి రాము, తేలపుట్ట శ్రీను, గద్దల వెంకటేశ్వర్లు , రావూరి శ్రీను, సీతారాములు,ఖమ్మంపాటి చిన్న మైసయ్య, నల్లగట్ల సీతారాములు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు (ఎర్రోడు) కొత్తపల్లి వంశీ , బొల్లె పోగు రామకృష్ణ, శాంతినగర్ పెద్దలు, యూత్ తదితరులు పాల్గొన్నారు..

---

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలి....

### – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### –ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం (సూర్య బ్యూరో):

తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ను, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో నిలిపి వేసిన వారికి మరో అవకాశం కల్పిస్తూ 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పని చేస్తుందని అన్నారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ స్కూల్ 10వ తరగతి, 15 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లభిస్తుందని అన్నారు.ఓపెన్ స్కూల్ నందు తరగతులు సెలవు దినాల్లో ఉంటాయని, రెగ్యులర్ గా బయట పనులు చేసుకుంటూ చదువుకోవచ్చని, 10వ తరగతి ఫీజు 1500, ఇంటర్ ఫీజు 1800 రూపాయల లోపు ఉంటుందని అన్నారు. ఈ ఫీజుతో పాఠ్య పుస్తకాలను సైతం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఈ బుక్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డి.డి. అనిల్,సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పాలేరు రోల్ మోడల్ గా నిలుస్తుంది

### –జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గం రోల్ మోడల్ గా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్నాయక్ పేర్కొన్నారు.మండల పరిధిలోని కోనాయిగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సోమవారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు డివిజన్ లో నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కు లబ్దిదారులు రుణపడి ఉంటారని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల కు సొంత ఇళ్లు కల నెరవేరుతుందని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడ నిర్మించలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేసి ఇళ్ల ను కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఏ ఎన్నికలు వచ్చిన ప్రజలు కాంగ్రెస్ ను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెంటమళ్ళ పుల్లమ్మ,తురక పాపయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి,మాజీ ఉపసర్పంచి వడ్లమూడి నరసయ్య,కొమ్మినేని విజయబాబు వడ్లమూడి ప్రసాదు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 08 జూలై 2025

# కార్మికుల శ్రమదోపిడి కోసం రేవంత్ సర్కార్ 10 గంటల జీ.వో విడుదల

## - జీ.వో కాపీలు దగ్ధం చేసిన కార్మిక సంఘాల జెఏసి

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**







కార్మికుల శ్రమదోపిడి కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కార్మికులు రోజుకు 10 గంటలు పని చేయాలని శనివారం విడుదల చేసిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మంలో స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద జీవో కాపీని దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జాతీయ కోశాధికారి యం.సాయిబాబా, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల జీ.వో విడుదల చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు.ఈ సమ్మెలో బి.ఎమ్.ఎస్ మినహా ఐ.ఎన్.టి.యు.సి సహా కార్మిక సంఘాలన్నీ పాల్గొంటున్నాయని దేశంలో కమ్యూనిస్టు వామపక్ష పార్టీలు, ఇండియా కూటమి పార్టీలు ఈ సమ్మెను బలపరుస్తున్న నేపథ్యంలో. ఈ సమ్మెలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ నేతృత్వం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె డిమాండ్లకు విరుద్ధంగా కార్మికులు రోజు 10 గంటలు పని చేయాలని 282 జీవో విడుదల చేయడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 282 జీవోని రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ డిమాండ్ చేస్తున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మా విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, బి.ఆర్.టి.యు జిల్లా నాయకులు యం.డి.వై. పాషా, సత్తార్, సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వై.విక్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యర్రా శ్రీను, సిఐటియు జిల్లా నాయకులు భూక్యా శ్రీను,బండారు యాకయ్య,యర్రా మల్లికార్జున్ పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వసంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలయపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ మండల ఇన్చార్జ్ చింతిరాల నాగభూషణం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ చింతిరాల నాగభూషణం జండా ఆవిష్కరించరు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిని పురస్కరించుకొని వికలాంగులచే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు అనంతరం చింతిరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ తడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి , వికలాంగుల, ఆత్మబంధువు వృద్ధుల, పెద్దకొడుకు వితంతువుల,తోబుట్టువు మాదిగ జాతి ఆరాధ్య దైవం, మాదిగ జాతికి పద్మశ్రీ పురస్కారం అందించిన ఎస్సి, రిజర్వేషన్ల సమాన పంపిణీ పితామహుడు అభినవ్ అంబెడ్కర్ పద్మశ్రీ కృష్ణమాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగాభారత దేశ చరిత్రలో 31 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టింది. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించింది31 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్, ఉద్యమం అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుంది డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనది.మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం. ఆత్మగౌరవానికి నాంది పలికింది. మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా



దోపిడీకి. అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం....ఎక్కడైతే మాదిగల అవమానించబడ్డారో, ఎక్కడైతే నిందించబడ్డారో ఎక్కడైతే ఆత్మగౌరం కోల్పోయారో కోల్పోయిన చోటనే తిరిగి మంద కృష్ణ మాదిగ ఆత్మగౌరవాన్ని, హక్కుల్ని, మాదిగ జాతికి తలెత్తుకునే విధంగా భారతదేశంలో ఉద్యమాలు నడిపిన మంద కృష్ణ మాదిగ మానవత దృక్పథంతో, మానవత, వాదిగా నడిపిన ఎమ్మార్పీఎస్, ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , గుర్తించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం మంద కృష్ణ మాదిగ పొందడంమాదిగ జాతికి దక్కిన గొప్ప అరుదైన పద్మశ్రీ పురస్కారం ఎస్సీ వర్గీకరణ సాధించాం వెయ్యి యేండ్ల బంగారు భవిష్యత్తు మాదిగ జాతికి అందించిన మందకృష్ణమాదిగ అని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొలచలం స్వామి. బిఎస్పి నాయకులు ఎన్నబోయిన రమేష్,ఆరెంపుల వెంకన్న, కోకన్వీనర్ ఉడుగు మధు ,గంట కృష్ణ గుగ్గిళ్ళ అశోక్, గద్దల మధు,కర్ష పుల్లయ్య, పల్లెల రాములు, పెరుమళ్ళ నాగరాజుగౌడ్,చింతిరాల రాంబాబు, వి హెచ్ పి స్ నుండి అనేపర్తి బాలయ్య, షేక్ సైదాబీ,బండ్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటిని సోమవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడు గా కొత్తకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి గా మౌలానా,కోశాధికారి గా రామగిరి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు తీర్మానాలను అమోదించారు.నూతన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్,గౌరవ సలహాదారుడు దేవర నాగరాజు,కనకరావు, జెర్రిపోతుల



సత్యనారాయణ,తిరుపతిరావు,శ్రీకాంత్,మండలప్రతినిధులు పాల్గొన్నారు.

38

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పిలుపునిచ్చారు.మండలం లోని అమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఖమ్మం పట్టణం కు చెందిన శ్రీకాంత్ రూ.20 వేల విలువైన నోటు పుస్తకాలను వితరణగా అందించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో యంఈఓ మాట్లాడుతూ...ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు తప్పకుండా సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంగళరావు,మాజీ సర్పంచ్ గండు సతీష్, ఉపాధ్యాయులు జ్యోతిర్మయి,పంచాయతీ కార్యదర్శి హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ముగిసిన మొహర్రం వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధి లోని కోరట్లగూడెం గ్రామముతో పాటు పలుగ్రామలలో గత 10రోజులుగా నిర్వహించిన మొహర్రం వేడుకలు సోమవారం రాత్రితో ముగిశాయి.మొహర్రం పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ (పీర్ల పండుగ)హజ్రత్ లాల్ సాబ్ మౌలాలి దర్బార్ మొహర్రం ఉత్సవాలను ఏర్పాటు చేశారు.ఎంతో పవిత్రంగా చేసే వేడుకలో కులమతాలకతీతంగా బేదప్రాయం లేకుండా ఒకరితో మరొకరు మమేకమై ఐక్యత సాటి విధంగా ఈ మొహరం పండుగ ఉత్సవాలను కొరట్లగూడెం గ్రామంలో నిర్వహిస్తున్నారు. మహమ్మదీయ ప్రవక్త మనవడు హజరత్ లాల్ సాహెబ్ నీతి న్యాయం కోసం పోరాడి అమరుడైనాడు.ఆయన స్మరిస్తూ నిర్వహించుకునే ఈ యొక్క వేడుకలలో ఎంతోమంది ముజావర్లు పాల్గొని భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రజలు హాజరై తిలకించారు.అసై దుల అంటూ దైవజ్ఞులను స్మరిస్తూ పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మేర,షేక్ మొహమ్మద్,షేక్ హబీబ్, షేక్ నాగుల్ మిరా,షేక్ మహమ్మద్,షేక్ హబీబ్, షక్ యాకుబు,షేక్ జగిర్,షేక్ సైదా,షేక్ ఇస్లాం,షేక్ లాల్ భాష,షేక్ నజీర్,షేక్ చిన్న లాల్ బాషా,షేక్ బూదుల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# బండారి రమణకి నివాళులు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

నమస్తే తెలంగాణ ఫోటో గ్రాఫర్ బండారి మహేష్ మాతృమూర్తి రమణ ఇటీవల మరణించగా సోమవారం మంచికంటి భవన్ నందు వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్ జర్నలిస్ట్ వేణుగోపాల్,నాయకులు చింత నిప్పు కృష్ణ చైతన్య బుర్రి వినయ్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# రా.... కదలిరా!

**-ఎర్రజెండా పిలుస్తుంది -చేయి చేయి కలుపుదాం!**

**-సమ్మెను జయప్రదం చేద్దాం!**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక సంస్కరణలు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 9 తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెకు... ఎర్రజెండా పిలుస్తుంది రా అంటూ కార్మికులంతా ఏకమై చేయి చేయి కలిపి సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాదినేని రమేష్ అన్నాడు. సార్వత్రిక సమ్మె సన్నదతులో భాగంగా సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తల్లాడలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం మాదినేని రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారాంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు.వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను



వెనక్కి కొట్టేందుకు,భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని,ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందని అన్నారు.కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం, స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించారని అన్నారు. కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడు ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు,నల్లమోతు మోహన్ రావు,పులి కృష్ణయ్య,సుధా వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజారంజక పధకాలు అమలు

**-ప్రజల బాధలు పట్టుకుండా ఫాంహౌస్ పండిరదు**

**-సమన్వయంతో సీజనల్ వ్యాధిలు ఎదుర్కొద్దాం**

**-గాంధీనగర్‌లో పీహెచ్‌సీ ప్రతిపాధన**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై7)తెలంగాణరాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పాలన సాగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం గేటురేల కాయలపల్లి, జ్యోత్రాంతండా, తవిసీబోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కారేపల్లిలో జిన్నింగ్ మిల్లులో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్లుగా పేదలకు ఇండ్లు ఇవ్వక పోవటంతో అర్హులైన పేదల నుండి ఇండ్లకు డిమాండ్ పెరిగిందన్నారు. అర్హులందరికి ఇండ్లు ఇవ్వటమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోటా క్రింద 3500, ఐటీడీఏ ద్వారా 800 మొత్తం 4300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. పోడు భూముల సాగు రైతులకు విద్యుత్, బోరు వేయించటం తన విజయమన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 3 నెలలలో పూర్తి చేయాలని లబ్ధిదారులు కోరారు. కేసీఆర్ పదేండ్లు ప్రజల బాధలు పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో పండిరదని, ఇప్పుడు పథకాలు ఇవ్వటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై అబండాలు వేస్తుండని విమర్శించారు. వర్షాకాలం సీజన్‌లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వ్యాదులను ఎదుర్కొవాలని సూచించారు. పెద్ద



మండలం కావటంతో గాంధీనగర్ కేంద్రంగా రెండో మండల ప్రతిపాధన ప్రభుత్వ ముందు ఉంచనున్నట్లు తెలిపారు. కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చటంతో పాటు అదనంగా గాంధీనగర్‌లో 30 పడకల అసుపత్రికి ప్రతిపాధన పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో సమస్యలకు కార్యదర్శులే బాధ్యులన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, డీటీ కృష్ణయ్య, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఇరిగేషన్ డీఈ వెంకట్‌నాయక్, ట్రాన్స్‌కో డీఈ, ఎంఈవో జయరాజు, ఏవో బీ.అశోక్, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రు, బానోత్ దేవ్లానాయక్, దారావత్ వినోద్, ఎండీ.యాకుబ్‌పాష, గడ్డం వెంకటేశ్వర్లు, గుగులోత్ భీముడు,బోడా సెట్రాం, ఎండీ.హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాలు అలుపెరగని పోరాటయోధుడు

**-మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ**

**-59 కులాలకు మంద కృష్ణ మాదిగ చేసిన సేవలు మరువలేం**

**-ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు వడ్లముడి వెంకటేశ్వర్లు మాదిగ**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పేదల పక్షాన నిలిచి అనేక ఉద్యమాలు చేసిన అలుపెరగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ అని ఎంఆర్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఎంఎస్పి జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ కొనియాడారు. మండల పరిధిలోని కొనాయిగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,పద్మశ్రీ అవార్డు గ్రహీత కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలుఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు వడ్లమూడి శ్రీనివాసరావు అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎంఆర్పీఎస్ జండాను ఆవిష్కరించిన గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ వడ్లమూడి నరసయ్య.అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వడ్లమూడి ప్రసాద్ మాట్లాడారు.ఈ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ...మూడు దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ కోసం బహుజన నాయకుడిగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



చెరుకుపల్లి ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజేష్,వడ్లమూడి రాములు,గద్దల యేసు, వడ్లమూడి హుస్సేన్,మందుల కృష్ణ,బొడ్డు ఆంజనేయులు,కస్తాల గోపయ్య, కట్టగూరు పోతయ్య,వి గోపి,బండారు ఎల్లయ్య,పగిడికత్తుల అభినవ్, గ్రామంలో ఉన్న, యువకులు,మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ పోడు వద్ద ఉద్రిక్తత..

**-పోడు సాగును అడ్డుకున్న ఫారెస్టు... అధికారులు**

**-ప్లాంటేషన్ పోడును సందర్శించిన డీఎఫ్‌వో...**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి 7)మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడుకు ప్రత్యామ్నాయం పోడు చూపు తామని 2020 సంవత్సరంలో 60 మంది పోడు దారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరిం చిన ఫారెస్టు అధికారులు, బాధితులకు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా తాత్సర్యం చేయటంతో ఐదేండ్లుగా పోడు వివాదం రగులుతునే ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పోడు సమస్యకు పరిష్కారం చూపుతామని కాలం వెళ్లదీస్తుండటంతో చేసేది లేక పోడుదారులు తమ పోడును సాగు చేసుకోవటానికి ప్లాంటేషన్ ప్రాంతానికి చేరుకోని ప్లాంటేషన్ పోడులో అరకలు కట్టి సాగు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు ఆప్రాంతానికి వెళ్ళి పోడుసాగుదారులను అడ్డుకున్నారు. దీంతో పారెస్టు, పోడుదారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అదే క్రమంలో హక్కు పత్రాలు ఉన్న రైతు తమ పోడులో ఎరువులు వేయటానికి వెళ్లుతుండగా అతనిని సైతం ఫారెస్టు అధికారులు ఆపటంతో రైతులు అగ్రహంతో వాగ్వివాగం దిగారు. ప్లాంటేషన్ కు తమ పోడును ఇస్తే ఫారెస్టు అధికారులు తమను మోసం చేసి పేదలమైన తమకు పోడు భూమి లేకుండా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము గతంలో సాగు చేసిన పోడును తమకే కావాలని పట్టుపట్టారు. విషయం తెలుసుకున్న జిల్లా ఫారెస్టు అధికారు ప్లాంటేషన్ ప్రాంతానికి చేరుకోని విచారించారు. డీఎఫ్‌వో పోడుదారులు తమ సమస్యను విన్నవించారు. ప్లాంటేషన్ చుట్టు హక్కుపత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డులలో హద్దులుగా ఉన్నాయని డీఎఫ్‌వో చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పేడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కొత్తగా వచ్చానని రెండు రోజులలో దీనిపై విచారిస్తాని అప్పటి వరకు ప్లాంటేషన్ లోకి వెళ్లవద్దని పోడుదారులను కోరారు. తాము సాగు చేయకుండా ప్లాంటేషన్ వద్దనే ఉంటామని సమస్యలను త్వరితగతిని పరిష్కరించాలని కోరారు.

**ప్లాంటేషన్ పోడు బాధితులకు న్యాయం చేయాలి -**



**ప్రజాసంఘాలు**ప్లాంటేషన్ పోడు బాధితులకు ప్రత్యామ్నాయ పోడు చూపు వారి న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు, కే.నరేంద్ర లు డిమాంఢ్ చేశారు. ప్లాంటేషన్‌లో 23 మంది రైతులు నష్టపోయారని వారికి ప్రత్యామ్నాయం చూపాల్సిన ఫారెస్టు అధికారులు తాత్సర్యంలో సమస్య జఠిలం అయిందన్నారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చే క్రమంలో ప్లాంటేషన్ పోడు దారుల భూములను సైతం సర్వే చేశారని కాని వారికి పట్టాలివ్వలేదన్నారు. పేదలకు న్యాయచేయాలని లేదంటే వారికి మద్దతుగా అందోళనకు సైతం సిద్దమని హెచ్చరించారు.

## అర్హులను గుర్తించి ఇందిర మహిళలు మంజూరు చేయాలి

### ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన వెన్న అశోక్



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–** చింతిరియాల కాలనీలో అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మాజీ ఉపసర్పంచ్ వెన్న అశోక్ గ్రామస్తులతో కలిసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అర్హులకు మంజూరు చేయకుండా ఇందిరమ్మ కమిటీ అనర్హులకు మంజూరు చేయటం జరిగిందినీ అసలైన అర్హులు తమ గ్రామంలో ఉన్నా కానీ అధికారులు చూసి చూడనట్లు సర్వే చేసి నిరుపేదలను గుర్తించి వారికి తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వారు కోరారు. వెంటనే స్పందించిన అధికారులు మీ గ్రామానికి వచ్చి విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు తప్పకుండా మంజూరు చేస్తామని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు శెట్టి హేమలత,అమర్లపూడి స్వరాజ్యం,మోతూ్కరు సంపూర్ణ,కర్రి ఉమ,మారే స్వరాజ్యం, కాటా సామ్రాజ్యం,శెట్టి సౌభాగ్యం, ఎండి నసీమా, జెట్టి స్వర్ణలత,మోట మణెమ్మ,కాల్వ సంతోషం, రాయపూడి లాజర్,తైదల నరసయ్య,ఉదగిరి లక్ష్మణ్,కుప్పిలి సామంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణ ప్రజల ఆకాంక్ష.....బుగ్గ వాగు ప్రక్షాళన కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి తో రూ 4 కోట్ల మంజూరు





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బుగ్గ వాగు ప్రక్షాళన పనులు వేగంగా నడుస్తున్నవిషయంవిదితమే..అభివృద్ధికి అసలైన అర్థం చెప్పినట్లుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకొని ముందడుగు వేసిందని చెప్పవచ్చు. పట్టణాన్ని నీటి ముంపు, దుర్వాసన, మలినాల నుంచి విముక్తి కలిగించే దిశగా బుగ్గ వాగు శుద్ధి కార్యక్రమం ప్రారంభమవడం గర్వకారణం. వర్షాలు ప్రారంభం అయిన సందర్భంగా దిగువ ప్రాంతాలు జలమయం కాకుండా చూడాలని అధికారులకు శాసనసభ్యులు ఆదేశించిన సందర్భంగా రిటైనింగ్ గోడ కోసం తీసిన మట్టిని తొలగించే కార్యక్రమాన్ని దగ్గరుండి మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రక్షాళన ప్రాజెక్టుకు నిధులు కేటాయించి, పట్టణ అభివృద్ధికి చొరవ చూపిన స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య కు పట్టణ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పెరిగిన వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకొని, బుగ్గ వాగు ప్రవాహాన్ని నిరాటంకంగా జరగగలిగే విధంగా శుభ్రపరిచే ఈ చర్య, పట్టణ ఆరోగ్య భద్రతకు, పర్యావరణ పరిరక్షణకు ఒక గొప్ప ప్రారంభంగా నిలుస్తోందనీ పలువురు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వాగు శుభ్రత వల్ల మాకే కాదు, మున్ముందు తరాల ఆరోగ్యానికి బంగారూ బాట అవుతుందనీ ,వర్షాకాలంలో ముంపు సమస్యకు ఇది మంచి పరిష్కార మార్గం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆజాం, 18 వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అను బాబు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### హమాలి కార్మికులు భవన కార్మికులు ఆటో అండ్ మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీసవేతనం నెలకు రూ 26వేలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి ఈనెల 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఐఎఫ్టియు గుండాల ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు యాసారపు వెంకన్న, యనగంటి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె విజయవంతం కై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలి కార్మికులకు,ఆటో అండ్ మోటార్ కార్మికులకు , గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీసవేతనం నెలకు రూ 26వేలు చెల్లించాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు గడ్డం నాగేష్, ధనరాజ్ ,మొక్క నరేష్, చంద్యా, వానపాకుల లాలయ్య ,గంధసిరి కలం ,చేబోతు రవి,పూసం నాగరాజు ,ఎరుకల సురేష్. తాటి కృష్ణ .ఆవుల సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హస్సన్,హుస్సేన్ విరోచిత పోరాటానికి ప్రతీకగా మొహర్రం పీర్ల పండగ





భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ముస్లిం సోదరులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మహమ్మద్ ప్రవక్త మనుమలు హస్సన్,హుస్సేన్ విరోజిత పోరాటానికి ప్రతీకగా మొహరం నెలలో మొదటి పది రోజులు నిర్వహించే పీర్ల పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.పడి రోజుల పాటు జూలూరుపాడు,పాపకొల్లు గ్రామాల్లోని అషుర్ ఖానాల్లో అమరులైన వీరుల ప్రతిమలు ఉంచి కోలుచుకున్నారు. హిందూ ముస్లిం అనే తారతమ్యం లేకుండా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మొహర్రం నెల పదవ రోజు అర్ధరాత్రి నుంచి పదకొండవ రోజు మధ్యాహ్నం వరకు గ్రామాల్లోని వీధుల్లో మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో పిర్లను ఊరేగింపు నిర్వహించారు. కొందరు ముస్లింలు ఉపవాసాలు ఉండి అమరుల త్యాగాలను స్మరిస్తూ వారి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మొహర్రం వేడుకల్లో పీర్ల పండుగ నిర్వాహకులు సొందుమియ్య, సమీర్,ముస్లిం సోదరులు బాబు, నాగుల్ మీరా,మక్బుల్ పాషా, బనిగి నాగుల్ మీరా, ఇసుబ్ పాషా, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో వనమహోత్సవం కార్యక్రమాన్ని వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. “వనమహోత్సవం” కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి మంత్రి నాగేశ్వర రావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మిదేవిపల్లి మండలం, హేమచంద్రాపురం బీట్, చాతకొండ సెక్షన్, కొత్తగూడెం రేంజ్, డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల 110 ఎకరాలలో మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన “వనమహోత్సవం” కార్యక్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా వుందిఅని, అటవీ అధికారులు పచ్చదనం పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ఘనంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహణ




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు టేకులపల్లి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి 31 సంవత్సరాలు కావస్తున్నందున జెండా పండుగ కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరించారు. మంతెన ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సింగర్ నారా పోగు దేవేందర్, జనక ఇస్తారీ, మాజీ గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్ హాజరయ్యారు. మచ్చ ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ 31 ఏళ్ల పోరాటంలో మాదిగల మహాత్ముడు మందకృష్ణ మాదిగ ఎన్నో ఆటుపోట్లకు గురై ఈరోజు జాతిని కొన్ని వందల ఏళ్ల పాటు రక్షణ కల్పించే విధంగా వర్గీకరణ తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పోలే పొంగు వెంకటేశ్వర్లు జినక సత్యం, జినక బాబు, సోమయ్య, గుగ్గిళ్ళ శంకర్, గుగ్గిళ్ళ వెంకన్న, బండారి శ్రీను, గుగ్గిళ్ళ మణమ్మ, జినక యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్) –** మంద కృష్ణమాదిగ జన్మ దినాన్ని పురస్కరించుకుని నారాయణపురం కాలనిలో, గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఇదే క్రమంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణపురం కాలనీ ప్రధాన రహదారి పక్కన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి మంద కృష్ణ మాదిగ జన్మదిన కేక్ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు కాటూరి నాగేంద్ర మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం, అసమానతలు రూపుమాపుటకు ఆత్మగౌరవ హక్కుల ను నినదీస్తూ దండోరా ఉద్యమం ఏర్పాటైందన్నారు. దళితుల్లోని 59 ఉపకులాల ప్రజల హక్కుల కోసం ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గుపడే రోజుల నుంచి నేటి సమాజంలో మాదిగ కులం అని గర్వంగా చెప్పుకునే స్థాయికి రావడం వెనుక మంద కృష్ణ మాదిగకు అనేక కన్నీటి ధారలు దాగి ఉన్నాయని అన్నారు. ఒక్క కులానికే ఎమ్మార్పీఎస్ పరిమితం కాకుండా వృద్ధుల, వితంతువుల, దివ్యాంగుల, చిన్నారుల సమస్యలపై ఉద్యమించిన ఏకైక నాయకుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. అదేవిధంగా మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ నాయుకులు కాటూరి నాగేశ్వరావు, యడ్లపల్లి రమేష్,మద్దాల రమణయ్య, కాటూరి చిలకరావు, తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురంలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం

**గత ప్రభుత్వాన్ని తలపించే విధంగా అర్హుల ఎంపిక**

**గుట్టుచప్పుడు కాకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ పట్టాల పంపిణీ**

**అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలి**

**సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు ధర్మసోత్ పవన్ కళ్యాణ్ డిమాండ్**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ మండల రూరల్ పరిధిలోని రంగాపురం గ్రామంలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికలు జరిగాయని సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షులు ధర్మసోత్ పవన్ కళ్యాణ్ నాయక్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో హయాంలో కూడా రంగాపురం గ్రామంలో ఇదే తంతు ఏర్పడిందన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను గ్రామస్తుల అందరి ప్రమేయం లేకుండా కమిటీ ఏర్పాటు చేసింది ఎవరు అంటూ గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. రంగాపురం గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వచ్చిన 13 పేర్లలో ఎంతమంది నిరుపేదలు ఉన్నారు. ఇందులో ఉన్నవారికి ఎంత భూములు ఉన్నాయి. వారు ఏ భవనాల్లో నివసిస్తున్నారో మరొకసారి జిల్లా అధికార యంత్రాంగం స్పందించి నిజంగా అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలంటూ పవన్ కళ్యాణ్ డిమాండ్ చేసారు. ఇదే తరహాలో గ్రామస్తులకు సంబంధం లేకుండా వ్యవహరిస్తే మాత్రం రాబోయే రోజుల్లో తీవ్రంగా బుద్ధి చెప్పవలసి ఉంటుందంటూ వారు తెలియజేశారు. గ్రామ ప్రజల మధ్య జరగవలసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎవరికీ తెలియకుండా, గుట్టుచప్పుడు కాకుండా పట్టాలు పంచడం ఏమిటంటు పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ఆస్తులు అంతస్తులు ఉన్నవారికి ఇండ్లను కేటాయించారు మరి ఏమీ లేని నిరుపేదల పరిస్థితి ఏమిటంటు కూడా పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పందించి రంగాపురం గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ కోరారు.

**రంగాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ**

రంగాపురం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇచ్చిన జాబితాను పైకి పంపించడం జరిగినది. ఈ అర్హుల జాబితా ఎంపిక విషయంలో మా ప్రమేయం ఏమీ లేదు. ఏదైనా ఉంటే కమిటీ సభ్యులను అడగండి.ఈ జాబితాలో రాని వాళ్లకు మరో జాబితా వచ్చినప్పుడు అందులో వారి పేర్లు తప్పనిసరిగా వస్తుంది అంటూ తెలియజేశారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే షాహిద్ వరక అజిత్**




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే షాహిద్ వరక అజిత్ డిమాండ్ చేసారు. సోమవారం అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నరూ 8వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని, నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఎంతోమంది విద్యార్థులు ఈ పథకం ద్వారా ఉన్నత విద్యను ఆస్వాదించారు కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందని, అధికారాన్ని చేపట్టి ఇన్ని రోజులు గడుస్తున్నా, ఇంతవరకు విద్యారంగంలో ఉన్న సమస్యలు ఏ మాత్రం పట్టించుకోకుండా, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యను ఏ విధంగా ఏవిధంగా కుంటి పట్టించారో ఇప్పుడున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రవుత్వం కూడా అదేవిధంగా పాలన కొనసాగిస్తా ఉందన్నారు. విద్యాశాఖ దగ్గరే పెట్టుకుని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా 16 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతూ,నిమ్మకు నీరెత్తినట్టు ప్రభుత్వం వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం మొండి వైఖరిని మానుకొని పెండింగ్లో ఉన్న ఫీజు ఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పోరాటాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.

# సింగరేణి మనుగడ కోసం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి





**జేఏసీ నాయకుల పిలుపు**

**జేవిఆర్ ఓసి, కిష్టారంఓసి , జేవిఆర్ సిహెచ్పి లో గెట్ మీటింగ్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శిలు రామారావు, బాలాజీ , నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఏఐటియుసి, సెంట్రల్ కమిటీ మెంబర్ జి.వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ , సముద్రాల సుధాకర్, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నరసింహారావు, టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్ , అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్ లను 4 కోడ్స్ కుదించి , విభజించి , కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని , దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు, వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని, సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర, ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమం ముగింపు ధన్యవాదాలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు ధార భీమయ్య, భరణి, ప్రసాద్ లు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్టియు నాయకులు, కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓసిపిలో జెఎసి గేట్ మీటింగ్..




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఓసిపీలో జెఎసి కన్వీనర్ జె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం గేట్ మీటింగ్ జరిగింది. సింగరేణి ఇల్లందు ఏరియా నుంచి ముఖ్య ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల దేశవ్యాప్తంగా ఈనెల 9 న జరుగు సార్వత్రిక సమ్మె ఒక చెంపపెట్టుగా మారాలని వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని ప్రతి ఒక కార్మికుడు నేను సైతం అని భాగస్వామ్యం అయి సమ్మెను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఐఎన్ టీయూసీ తరుపున భూక్య నాగేశ్వరరావు, మహబూబ్, గోచికొండ సత్యనారాయణ, తోట వెంకటేశ్వర్లు, అజ్మీరా ఉపేందర్, రామారావు, రాంబాబు, బాసు, సొరపాక అశోక్, ఏఐటీయూసీ నుంచి రాజారామ్, బానోత్ బాలాజీ, ఐఎఫ్ టీయూ నుంచి రాంసింగ్, సిఐటీయూ నుంచి నభి, శ్రీనివాస్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఇంకా ఎంతకాలం జాప్యం

**ఫీజుల కోసం విద్యార్థులు అప్పులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించదా...!**

**ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయండి!**

**పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి తమ చదువులు కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన సుమారు రూ 8వేల కోట్లను ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను,ఫీజు పథకాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించాల్సిన అవసరం ఉంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం అరకొర నిధులను కేటాయించి విద్యార్థులను సమస్యల వలయంలోకి నెట్టి రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు నిలిపివేయడంతో విద్యార్థులు అప్పులు చేసి తమ సదువులను కొనసాగిస్తున్నారు. విద్యాసంస్థలు పరీక్షలు నిర్వహించలేమని తెలిపిన నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎలాంటి ఫీజు నియంత్రణ లేకుండా ఫీజులను విచ్చలవిడిగా తీసుకుంటూ కోట్ల రూపాయల ఆదాయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు పోగేసుకుంటుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుంది తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని ప్రైవేటు విద్యాసంస్థలు ఎల్ కేజీ యూకేజీ విద్యకు లక్షల రూపాయలు విచ్చలవిడిగా వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫాంలో పేరుతో వ్యాపారాలు జోరుగా కొనసాగిస్తున్నా విద్యా శాఖ అధికారులు స్పందించడం లేదు.తక్షణమే ఫీజు నియంత్రణ చట్టం అమలయ్యే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగేల శివ, భానోత్ నరేందర్,ఎ. పార్థసారధి, అబ్దుల్ గని, అఖిల్, శ్రావణి,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై కత్తితో దాడి ....

**భూ వివాదాలే కారణమా??**



**టేకులపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ ఆఫీస్ సమీపంలోని బేకరీ వద్ద టేకులపల్లి మండలం మూడు తండాకు చెందిన గుగులోతు రవిని తన బాబాయ్ కుమారుడు గూగులోత్ వినోద్ కత్తితో పొడిచాడు. ఇరువురి మధ్య భూమి తగాదాలు ఉన్నట్లు తెలుస్తుంది... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.... టేకులపల్లి ఎస్సై ఏ రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు..

# ఈనెల 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఆదర్శ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టియు) పిలుపు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ ఆదర్శ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు టేకలపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు ఈసం మహేష్ పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లి ఎంపీడీవో మల్లేశ్వరికి సమ్మె నోటీస్ ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులు తీసుకురా వద్దాన్ని వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనము రూ 26 వేలు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు నాయకులు ఎర్రయ్య, జంపన్న, అన్నాజీ, మహేష్, బిచ్చు, గోపా, బాబు, గుంటి భాస్కర్, లాలు, నెహ్రూ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ రిజిస్ట్రేషన్‌పై రైతులకు అవగాహన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండలంలోని కోయగూడెం, బద్దుతండ గ్రామాలలో ఇల్లందు నియోజకవర్గ, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ పట్టా ఉన్న రైతులకు పిఎంకిసాన్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన కల్పించినట్లు ఎఇఒ శ్రావణి సోమవారం తెలిపారు. రైతులకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు .ఈ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల ,కేంద్రం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, కాబట్టి మండలంలో రెవెన్యూ పట్టా ఉన్న రైతులందరు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయించుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డ్ లో నూతన నిర్మాణల కోసం స్థల పరిశీలన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– టేకులపల్లి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్‌లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశముతో రైతుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ బోయే ఆఫీస్ బిల్డింగ్, టాయిలెట్స్, సిసి రోడ్డు మొదలగు అభివృద్ధి పనుల నిమిత్తం ఖమ్మం మార్కెటింగ్ డిప్యూటి ఇంజనిర్ యల్లేష్‌తో కలిసి యార్డ్ స్థలాన్ని ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు సోమవారం పరిశీలించారు. అనువుగా ఉండే స్థలాన్ని పరిశీలించి అంచనా వేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ జారే సమ్మక్క, మార్కెట్ కార్యదర్శి వి సుచిత్ర, మార్కెట్ గ్రేడ్–3 కార్యదర్శి ఈ నరేష్ కుమార్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా చాంద్ పాషా ఎన్నిక



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా జులూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషాను నియమించారు.ఈ నెల 5వ తేదిన నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా 2వ మహాసభల్లో చాంద్ పాషా ను ఎన్నుకున్నారు. చాంద్ పాషా గతంలో విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాధ్యతలు చేపట్టి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయన నిర్వహించిన కార్యక్రమాలను గుర్తించిన ఏఐవైఎఫ్ పెద్దలకు,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు లకు చాంద్ పాషా కృతజ్ఞతలు తెలిపారు. చాంద్ పాషా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి రూ 4వేలు చెల్లించాలని చాంద్ పాషా డిమాండ్ చేసారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### లేనిపక్షంలోరాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక

### సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ ఆలయంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అంటే లంబాడీలకు రాజకీయంగా అణిచివేయడమేనని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది లంబాడీల ఆత్మగౌరవ సమస్యని ఈ సమస్యను పరిష్కరించుటకు గౌరవ ముఖ్యమంత్రి వెంటనే స్పందించి లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మగౌరవ పోరాటం చేస్తున్న సేవాలాల్ సేన సైనికులకు ముందస్తు అరెస్టు చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడ సామాజిక వర్గానికి ఓటు బ్యాంకు గానే వాడుకుంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బంజారాలను లెక్క చేయకపోవడం వల్ల సేవాలాల్ సేన ఆత్మగౌరవ పోరాటం చేస్తుందని అన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న గిరిజన సమస్యలను పరిష్కరించుటకు సేవాలాల్ సేన జిల్లా కమిటీ భవిష్యత్ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 14న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అదేవిధంగా రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు షరతులు లేకుండా ఎన్నికలలో ఏదైతే వాగ్దానం ఇచ్చారో ఆ విధంగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక దీక్ష చేపట్టాలని ఈ యొక్క దీక్షకు సంఘీభావంగా ప్రజలు ప్రజాస్వామికవాదులు అన్ని ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సేవాలాల్ సేన సంఘానికి పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని జిల్లా నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజునాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జర్పుల లాలునాయక్, జిల్లా నాయకులు బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ.పీ ఆపరేటర్స్, మోటార్ వెహికల్ డ్రైవర్స్ భద్రతపై అవగాహన సదస్సు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) :** ఉపరితల గనులలో ప్రమాదాలు జరగకుండా భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా చేయుటకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్(ఎస్.ఎం.పి) ఇంప్లిమెంటేషన్ పై అవగాహన కలిగించుట కొరకు సోమవారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఎం.వి.టి.సి) నందు ఈ.పీ ఆపరేటర్స్, మోటార్ వెహికల్ డ్రైవర్స్ కు భద్రతపై రెండు రోజుల అవగాహన సదస్సు ను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, జిఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ మైన్స్/ ఉపరితల గనులలో ఈ.పీ ఆపరేటర్స్, మోటార్ వెహికల్ డ్రైవర్స్ వాహనాలు నడిపినప్పుడు స్పీడ్ లిమిట్ ను తప్పక పాటించాలని అలాగే బొగ్గు రవాణా చేస్తున్నప్పుడు కూడా తప్పక స్పీడ్ లిమిట్ ను పాటించాలని అన్నారు. అలాగే వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి కి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ అవగాహన సదస్సు ను ఈ.పీ ఆపరేటర్స్ %ఉ% మోటార్ వెహికల్ డ్రైవర్స్ సద్వినియోగం చేసుకొని ప్రమాదాలు జరుగకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలని అవగాహన సదస్సు కు హాజరైనా వారికి తెలియజేశారు. జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ మైన్స్, ఉపరితల గనుల ఆవరణంలో తిరిగే వాహనాలను తప్పక మెయింటెనెన్స్ వర్క్ చేయించాలని తద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు, జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు, ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, ఎస్ ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (ఐఎస్ఓ) జీ.వీ.ఎం.ఎస్ విజయకుమార్, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం వెంకటేశ్వరరావు, ఎంవిటీసీ మేనేజర్ జి.లక్ష్మణ్ ఎంవిటీసీ ఆఫీసర్ కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రేగళ్ల గుత్తికొయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం





పాల్గొన్న అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్

**కరకగూడెం,సూర్య (ముజర్ న్యూస్)** – జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో రేగళ్ల గుత్తికోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ , మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే చిన్న పిల్లలకు పలకలు, పుస్తకాలతో పాటు, మహిళలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను అందజేసారు.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోని పొలం పనులకు వెళ్లే మహిళలకు వర్షాకాలం ఇబ్బంది కలగకుండా ప్లాస్టిక్ రైన్ కోట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు,పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 8, జూలై, 2025

# అలుపెరగని పోరాటయోధుడు మందాకృష్ణ

### బోయిళ్ళ వెంకటేశ్వర్లు..

### గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ..

**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** మందకృష్ణమాదిగ అలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొయిళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కరకగూడెం మండల పరిధిలోని చిరు మళ్ళ ఎస్సీ కాలనీలో మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను బోయిల వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ నాయకులు ఆవిష్కరణ చేసి అనంతరం వారుమాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానత లు లేని నూతన సమాజ నిర్మాణం కోసం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. మాదిగ సమాజానికి దక్క వలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూ వర్గీకరణ సాధించారన్నారు. మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు, వృద్దులు, వితంతువుల, కోసం పోరాడి వారికి పెన్షన్ల పెంపుదలకై ఉద్యమం నిర్వహించారని గుర్తు చేశారు.గుండె జబ్బుల చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత ఆపరేషన్లు, అయ్యేలా కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు ఆకలి కేకలు అనే కార్యక్రమం నిర్వహించి అప్పటి ప్రభుత్వంతో పోరాడి నాలుగు కిలోల నుండి 6, కిలోల బియ్యం పెంపుదలకై ఉద్యమం నిర్వహించారని అన్నారు..



ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని, అన్ని వర్గాల సంక్షేమం కోసం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. మాదిగల కోసం గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటాలు ధర్నాలు, రాస్తారోకోలు చేసి వర్గీకరణ సాధించామని అన్నారు. రాజీలేని పోరాటం విజయవంతమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఎస్సీ, వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమేనని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టిన ప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేక పోయాయని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగు తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఇల్లందుల కృష్ణ, ఇల్లందుల ఏసుబాబు, శ్రీను, సమ్మయ్య, వెంకటేశ్వర్లు,సర్వేశ్వరరావు, నరేష్, సుకుమార్, వెంకటేష్, అర్జున్, అన్నపూర్ణ, నాగలక్ష్మి, సమ్మక్క, రోహిణి, మాదిగలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బంజారాల జీవితాల్లో శీత్లా భవాని వెలుగులు నింపాలి

### శీత్లా పండుగ శుభాకాంక్షలు : మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం ఉర్బం,సూర్య (మేజర్ న్యూస్)-** బంజారాల జీవితాల్లో శీత్లా భవాని వెలుగులు నింపాలని, ప్రకృతిని పూజించే గిరిజనులు శీత్లా పండుగతో పంట పొలాలు, పాడి పరిశ్రమల్లో వృద్ధి సాధించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆకాంక్షించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంజారా ప్రజలు శీత్లా పండుగ జరుపుకొనున్నారు. ప్రకృతిని పూజిస్తూ.. బంజారాలు ప్రకృతికి దగ్గరగా ఉంటారని కాపు సీతా లక్ష్మీ అన్నారు. ఈ పండుగతో బంజారా భాయి భియా పాడి పంటల్లో అభివృద్ధి సాధించాలని ఆమె కోరారు. శీత్లా భవాని ఆశీస్సులతో పశుపక్షాదులను చీడపీడల నుంచి రక్షించబడాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బంజారా సోదరులకు శీత్లా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రక్ఋతి వైద్యానికి దక్కిన గౌరవం



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** గత పది సంవత్సరాల నుండి ప్రకృతి వైద్యం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్న హీలర్ జి. న ం గ ం ణా రా వు న ం ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఎ ౕ ం న ం గా పూలదండలతోసత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వైరా ఎమ్మెల్యే మాలోతు రామ్ దాసు నాయక్, గౌరవ అతిధి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రజా కవి జయరాజు, ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రమేష్ బాబు, వేదిక కన్వీనర్ జేబి శౌరి, నిర్వహణ కమిటీ సభ్యులు మారపాక రమేష్, యెర్ర కామేష్, కూసపాటి శ్రీనివాస్ అతిధులు బిక్కసాని నాగేశ్వరరావు, ధర్మారావు, నాగ సీతారాములు, మండే వీర హనుమంతరావు, మేదర వెంకట ముత్యం, గడ్డం రాజశేఖర్ తదితరుల చేతుల మీదుగా జ్ఞాపికను అందించారు. చిన్నారులు నైనిక రజ్వా , మహమ్మద్ ఆఫాన్ లు మొక్కలను అందించారు. కాగా తొలుత కన్వీనర్ జేబి శౌరి మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రకృతి ఆశ్రమాన్ని నిర్వహిస్తూ ఆల్టర్నేటివ్ తెరపిస్టుగా ఉచితంగా వైద్యాన్ని సామాన్యులకు చేరువ చేయడమే కాకుండా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఎంపిక చేసామని వెల్లడించారు.

# మహాసభ తీర్మానాల అమలుకై ఉద్యామాలు చేపడతాం

### రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

### నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నెలకు రూ 5వేలు అమలు చేయాలి!

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫయూమ్ దాదా



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నెలకు రూ 5వేలు అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫయూమ్ దాదా డిమాండ్ చేసారు. సోమవారం శేషగిరిభవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె ఫహీమ్ దాదా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా యు.హరీష్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్,సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె. ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శులుగా, ఎస్ కే, ఖయ్యూం, అనుముల సాయి, చాంద్ పాషా, కర్లపూడి సుందర్ పాల్, ఎస్ డి జాకీర్, అశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులుగా మోతే కృష్ణ, చంద్రగిరి ప్రసాద్, జహూర్, బరిగెల భూపేష్, ఉప్పులూరి నాగరాజు, అనిల్ యాదవ్, మరో 12 మంది జిల్లా కార్యవర్గం తో పాటు 42 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యచరణ మహాసభలో తీర్మానం చేసుకున్నామని రాబోయే రోజుల్లో విద్య,వైద్యం, ఉపాధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై యువతను విస్మరిస్తున్న తీరుపై పోరాటాలు నిర్వహిస్తామని,ఫహీమ్ దాదా తెలిపారు.

# పని గంటలు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీఓను వెనక్కు తీసుకోవాలి

### జీ ఓ ప్రతులను దగ్దం చేసిన సీఐటీయూ నాయకులు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మికులను మోసం చేస్తూ వారి శ్రమను దోపిడీ చేసే విధంగా పని గంటలు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కు తీసుకోవాలని, ఆ ఉత్తర్వులను రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని కార్మికుల ఐక్యతతో పోరాతాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఐటీయూ కొత్తగూడెం పట్టణ కమిటీ అధ్వర్యంలో ఉత్తర్వులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ అనేక ఇబ్బందులు గురి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెబుతూ కల్లబొల్లి మాటలు అల్లిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ తీసుకువచ్చిన జీవోని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా పాలన సాగిస్తున్నమని మాయమాటలు చెబుతూ ప్రజలకు మోసం చేస్తున్న పద్ధతి సరైనది కాదన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న ఏ ప్రభుత్వమైన కార్మిక వర్గం ఒక్కతాటి పైన ఉండి, వారి హక్కుల రక్షణ కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. పని గంటల సమయం పెంచిన ప్రభుత్వ ఉత్తర్వు వెనక్కు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు, జునుమాల నగేష్, నందిపాటి రమేష్, అభిమన్యు, లింగయ్య, రాములు, రమేష్, హమాలీ కార్మికులు, పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా పట్వారిగూడెంలో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యురాలు యేసుమని, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాజీ ఎంపీటీసీ అచ్యుత రావు, పట్వారి గూడెం సొసైటీ డైరెక్టర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బో లికొండ నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కొలికి పోగు కాంతారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాట యోధుడని, దళిత పక్షపాతి అని ఇలాంటి మహనీయుడిని కలిగిన దళిత జాతి అదృష్టమని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు అనేకము జరిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, నరేష్, సతీష్, షేక్ నజీర్, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.